RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం
తెలుగు దినపత్రిక
ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :221 | మంగళవారం 28 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in

## శంకర్‌పల్లిలో ప్రైవేట్ కంపెనీలో ప్రమాదం

ఐదుగురు మృతి, 11 మందికి తీవ్ర గాయాలు

ప్రమాద స్థలిని పరిశీలించిన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, మొయినాబాద్ డిసిపి యోగేష్ గౌతం



3లో..



2లో..

## రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన

తీవ్ర సంక్షోభంలో రాష్ట్ర వ్యవసాయ రంగం

రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు అధ్వాన్నం

పంట కొనుగోళ్ల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి

ప్రజా సమస్యలపై ఇక నుంచి ఉధృతంగా పోరాటం

మీడియా సమావేశంలో

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2లో..

## బెంగాల్ ప్రచారం ముగించిన ప్రధాని

29న రెండో విడత ఎన్నికలు

మళ్లీ సిఎం ప్రమాణానానికి వస్తానంటూ వెల్లడి

ఎన్నికల ప్రచారంలో నేడు చివరి ర్యాలీలో పాల్గొన్నానని.. మళ్లీ బెంగాల్‌లో భాజపా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్టానికి తిరిగి వస్తానని ఆశిస్తున్నట్లు తెలిపారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామన్నారు.

## ఎమ్మెల్సీలుగా కోదండరామ్,అజారుద్దీన్ ప్రమాణం



హైదరాబాద్: ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. గవర్నర్ కోటాలో కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రమాణస్వీకారం అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. తనకు మంత్రి పదవిపై ఆశ లేదని వ్యాఖ్యానించారు. పదవులు అనేవి శాశ్వతం కాదని స్పష్టం చేశారు. ఒకాయన తాను పోరాడాతానా లేదా అని అన్నారని.. తాను పోరాడి చూపిస్తానని చెప్పుకొచ్చారు. గతంలో తనపై అనేక కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయిన తన పని ఆగలేదని.. కొనసాగుతోందని స్పష్టం చేశారు. వివాదాస్పద సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. లక్ష్యాలను ఎంచుకొని పనిచేస్తానని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యమకారుల సమస్యలు, ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. ఇప్పటివరకు చేస్తున్న పనిని సమర్థవంతంగా పూర్తి చేయడానికి తనకు ఎమ్మెల్సీ ఉపయోగపడుతుందని వెల్లడించారు. జయశంకర్‌కు ఇచ్చిన మాట ప్రకారం ముందుకు పోతానని తెలిపారు. గతంలో ఏ రకంగా తన జీవన శైలి ఉందో.. భవిష్యత్తులో కూడా అదేవిధంగా ఉంటుందని స్పష్టం చేశారు.



## ప్రతి కుటుంబం ఖచ్చితంగా వివరాలు నమోదు చేసుకోవాలి

జనగణనతో పథకాల ప్రయోజనాలు సరిగ్గా అందుతాయి

జనగణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ఖమ్మంలో వివరాలను నమోదు చేసుకున్న భట్టి



ఖమ్మం రాష్ట్రంలోని ప్రజలందరు జనగణనలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్రజలంతా తమ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని ప్రోత్సహిస్తూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా ఈ పక్రియను పూర్తి చేశారు. ఈ విధానం ద్వారా జనగణనలో సమాచార సేకరణ సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో జనగణన 2027 పక్రియలో భాగంగా, ప్రతి కుటుంబం తమ వివరాలను ఖచ్చితంగా నమోదు చేసుకోవాలని చెప్పారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు సరిగ్గా అందుతాయని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, చీఫ్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్, టెక్నీకల్ అసిస్టెంట్ హిమవర్ష తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు గతమే.. భవిష్యత్ లేదు

కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలతో సంబంధాలు లేవు. కేసీఆర్ విశ్రాంతిలో ఉన్న ప్రజాప్రతినిధి. ఆయన చావును నేనెందుకు కోరుకుంటానన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉంటేనే మాకు మంచిది. ఆయన మర మనిషో కాదో.. కుటుంబ సభ్యులకే తెలుసు. వివక్ష లేని పాలన మాది.. మాకు ప్రతిపక్షమే లేదు అని సీఎం

- ఉద్యమంలో ఏది మాట్లాడినా చెల్లింది
- కవిత పార్టీ కుటుంబ గూడుపుఠాణి
- కెసిఆర్ ఆరోగ్యంగా ఉండాలనే కోరుకుంటా
- ఆయన చావాలని తానెప్పుడూ కోరుకోలేదు
- కాళేశ్వరంపై సిబిఐ విచారణ తరవాతే చర్యలు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

మహిళల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రాధాన్యం

మహిళలను అన్నిరంగాల్లో ఆదర్శంగా నిలిపాం

మహిళాభివృద్ధికి తెలంగాణ బ్రాండ్ కావాలి

గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నాం

మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు


అన్నిరంగాల్లో మహిళా రిజర్వేషన్ల కాంగ్రెస్ ఘనతే

స్పందన బృందాల ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

2లో..


ప్రభుత్వ ఆఫీసుల్లో ఇందిరమ్మ క్యాంటీన్లను స్వయం సహాయక మహిళలతో ఏర్పాటు చేయించాం.. అన్ని జిల్లాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలకు భవనాలు ఏర్పాటు చేశామని సిఎం రేవంత్ అన్నారు. నారాయణపేటలో స్వయం సహాయక మహిళా సంఘాలతో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయించాం.. 26 వేల ప్రభుత్వ పాఠశాలల నిర్వహరణను మహిళా సంఘాలకే అప్పగించాం..26 లక్షల ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల స్కూల్ యూనిఫామ్ లు కుట్టే బాధ్యతను స్వయం సహాయక మహిళలకు ఇచ్చాం.





2లో..

## పెరిగిన బంగారం ధరలు



2లో..

## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం

సెంట్రల్ హాలును త్వరగా పూర్తి చేయాలి

పబ్లిక్ గార్డెన్‌లో సభ్యులకు క్లబ్ ఏర్పాటు

స్పీకర్, మండలి చర్మన్‌తో సిఎం రేవంత్ సమీక్ష

## కోర్టుపై తనకు నమ్మకం పోయింది

అందుకే మీరు ఉన్నంత వరకు హాజరు కాను

ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిపై కేజ్రీవాల్ వ్యాఖ్యలు

ఈ మేరకు లేఖ విడుదలచేసిన కేజ్రీవాల్



2లో..



## రాష్ట్రంలో దైన్యంగా రైతుల పరిస్థితి

ధాన్యం కొనే దిక్కుల లేకుండా పోయింది

బిజెపి ఎంపి తేజస్వీ సూర్య వ్యాఖ్యలు దుర్మార్గం

ఒక్కరు కూడా ఎదిరించి మాట్లాడలేక పోయారు

బిఆర్ఎస్ ఎంపిలు ఉంటే రణరంగం సృష్టించేవారు

తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ అధిరే కెసిఆర్

2లో..

కాళేశ్వరంపై రాజ్యసభలో సీఆర్ పాటిల్ మాట్లాడితే సురేశ్‌రెడ్డి గట్టిగా ఖండించారు. తెలంగాణ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్, భాజపా నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సమయంలో.. హైదరాబాద్ విషయంలో రాజీ పడాలని సోనియా గాంధీ ఎన్నో సార్లు చెప్పారు. కానీ.. నేను ఎప్పుడూ రాజీ పడలేదు..అది నా చిత్తశుద్ధి అని కేసీఆర్

# ఎయూ వర్సిటీ అంటే వందేళ్ల చరిత్ర

విశాఖపట్టణం:ఆంధ్ర యూనివర్సిటీ అంటే పేరు కాదని వందేళ్ల చరిత్రని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే తెలుగువారు పోరాడి తెచ్చుకున్న విశ్వవిద్యాలయం ఏయూ అని లోకేశ్ పేర్కొన్నారు. ఏయూ అంటే ఒక ఎమోషన్ అని.. తానిక్కడ చదువుకుని ఉంటే బాగుండేదని అనిపిస్తోందన్నారు. విశాఖలో ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రి లోకేశ్ ప్రసంగించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్ర తొలి కేబినెట్ మీటింగ్ ఏయూలోనే ఏర్పాటు చేసినట్లు మంత్రి లోకేశ్ గుర్తు చేసుకున్నారు. ఏయూ చరిత్ర వెనుక ఎంతో మంది త్యాగం, కష్టం ఉందని అన్నారు. ఈ యూనివర్సిటీలో చిహ్నం నుంచి కోర్సులు వరకు అన్ని ప్రత్యేకమే అని చెప్పుకొచ్చారు. ఏయూ అనేక ర్యాంకులు సాధించి.. దేశంలో టాప్-3 విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా ఉందన్నారు. అలాగే ప్రపంచంలో టాప్-100 యూనివర్సిటీల్లో నిలిచిందన్నారు. రాజకీయాల్లోనూ ఏయూ విద్యార్థులు రాణిస్తున్నారని మంత్రి చెప్పుకొచ్చారు. ప్రజలకు సేవ చేయాలని 2013 సంవత్సరంలో తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినట్లు గుర్తు చేసుకున్నారు. రిస్క్ లేనిదే విజయం లేదని.. విజయానికి ఓటమి తొలి మెట్టు అని విద్యార్థులకు మంత్రి లోకేశ్ సూచించారు. కాలం మారుతుందని, సాంకేతికత మారుతుందని కరిక్యులం కూడా మారాలన్నారు. ఈ సందర్భంగా విద్య శాఖలో ఖాళీలను రానున్న ఏడాది కాలంలోనే భర్తీ చేస్తామంటూ మంత్రి లోకేశ్ తీపి కబురు చెప్పారు. మంగళవారం నాడు విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేసుకుంటున్నామని పేర్కొన్నారు. గూగుల్ రాకతో విశాఖ రూపురేఖలు మారిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు ఏయూ వందేళ్ల వేడుకల సందర్భంగా స్మారక నాణెం, స్టాంప్, కాఫీ టేబుల్ బుక్‌ను ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, సచిన్ టెండూల్కర్, కేంద్ర, రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా విడుదల చేశారు.



## విజయం కన్నా వైఫల్యాలే పాఠాలు నేర్పుతాయి

విశాఖపట్నం కృషి, పట్టుదల ఉంటే ప్రతిదీ సాధ్యమేనని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. మనసు ఉంటే మార్గం ఉంటుందని.. విజయాల కంటే వైఫల్యాలే ఎక్కువ నేర్పుతాయని అభిప్రాయపడ్డారు. విశాఖలోని ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల్లో ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. విద్యారంగంలో ఏయూ ముందుందని రాధాకృష్ణన్ తెలిపారు. దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ప్రముఖ విద్య సంస్థగా ఏయూ ఎదగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. జీవితంలో కృషి, పట్టుదలతో అన్నీ సాధించవచ్చని ఈ సందర్భంగా విద్యార్థులకు ఉప రాష్ట్రపతి సూచించారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను ప్రశంసించారు. మరోవైపు ఆంధప్రదేశ్ కూటమి ప్రభుత్వంపైనా ప్రశంసలు కురిపించారు రాధాకృష్ణన్. గూగుల్‌ను విశాఖకు తీసుకురావడంపై హర్షం వ్యక్తం చేశారు. దీనికి కృషి చేసిన ఏపీ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రకటించి స్థిరమైన అభివృద్ధికి నాంది పలికారని కొనియాడారు. గడిచిన ఏడాదిలో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీ సాధించిందని రాధాకృష్ణన్ తెలిపారు. ఇది ప్రభుత్వ పారదర్శకత, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ప్రతిబింబిస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో విశాఖ గ్లోబల్ డెస్టినేషన్‌గా మారుతుందని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఆకాంక్షించారు.

# అనేక వర్సిటీలకు ఆంధ్రా దిక్సూచి

విశాఖపట్నం: దేశంలోని అనేక యూనివర్సిటీలకు ఆంధ్రా యూనివర్సిటీ నే దిక్సూచి అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. సోమవారం విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ క్యాంపస్‌లో శతాబ్ది మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ మహోత్సవాల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఏయూ.. దేశంలోనే టాప్-5 యూనివర్సిటీల్లో ఒకటిగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఏయూకు రూ.500 కోట్ల నిధులు ఇస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. మరో రూ.500 కోట్లు కార్పస్ అభివృద్ధి కావాలని పేర్కొన్నారు. వర్సిటీలు మన చారిత్రక సంపద అని అభివర్ణించారు. వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏయూలో రూ.64 కోట్ల పనులు ప్రారంభించామని సీఎం చంద్రబాబు వివరించారు. సాధారణ వ్యక్తి.. అసాధారణ శక్తిగా మారాలని విద్యార్థులకు సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. విశాఖపట్నంకు గూగుల్ డేటా సెంటర్ వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నం ఇకనుంచి గ్లోబల్ సిటీ.. ఇక అన్‌స్టాపబుల్ అని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ యూనివర్సిటీ స్థాపించేందుకు అనేక మంది కృషి చేశారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. తొలి వీసీ కట్టమంచి రామలింగారెడ్డి ఈ యూనివర్సిటీకి బలమైన పునాదులు వేశారని చెప్పారు. రెండో వీసీ సర్వేపల్లి రాధాకృష్ణన్.. దేశ రాష్ట్రపతిగా ఎదిగారని గుర్తు చేశారు. ఈ యూనివర్సిటీలో 58 దేశాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారని సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. రాష్ట్రంలో ఏయూని స్థాపించేందుకు అనేక మంది కృషి చేశారని సీఎం చంద్రబాబు అన్నారు. తొలి వీసీ కట్టమంచి ఈ విశ్వవిద్యాలయానికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. ఏయూలో వందేళ్ల పండగ జరుగుతోంది. తెలుగు వైభవానికి కూడా ఏయూ కృషి చేస్తోంది. ఈ విశ్వవిద్యాలయంలో 58 దేశాల విద్యార్థులు చదువుతున్నారు.




విశాఖ ఇకనుంచి గ్లోబల్‌సిటీ.. దీని అభివృద్ధి అన్‌స్టాపబుల్. దేశంలోని అనేక యూనివర్సిటీలకు ఏయూనే దిక్సూచి. వర్సిటీలు మన చారిత్రక సంపద.. వాటిని కాపాడుకోవాలి. ఏయూ చరిత్రలో ఇవాళ ఎంతో ముఖ్యమైన రోజు. వందేళ్ల ప్రస్థానం పూర్తి చేసుకోవడం సాధారణ విషయం కాదు. ఏయూలో చదువుకుని ఎందరో భిన్న రంగాల్లో సత్తా చాటారు. ఇక్కడ చదవనందుకు నేను ఎంతో బాధపడుతున్నా. ఏయూ స్థాపన వెనక ఎంతో మంది కష్టం, త్యాగం ఉంది. ఈ యూనివర్సిటీ అభివృద్ధి కోసం అనేక మంది దాతలు సాయం చేశారు. ఈ వర్సిటీ రాష్ట్రానికే కాదు.. దేశానికి కూడా గర్వకారణం' అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. నేనూ కూడా ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థినే. విభిన్న ఆలోచనలున్న వారిని ఒక చోటికి తీసుకొచ్చే కేంద్రమే వర్సిటీ. ఇక్కడ చదువుకుని ఎందరో గొప్పవాళ్లు అయ్యారని దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ అన్నారు. ఈ వేడుకల్లో దేశ ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో దైన్యంగా రైతుల పరిస్థితి

హైదరాబాద్: రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేత కావట్లేదని విమర్శించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావడం లేదు. తెలంగాణ గురించి ఎంపీ తేజస్వి సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్, భాజపా ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదు. బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లు. కాళేశ్వరంపై రాజ్యసభలో సీఆర్ పాటిల్ మాట్లాడితే సురేశ్‌రెడ్డి గట్టిగా ఖండించారు. తెలంగాణ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్, భాజపా నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సమయంలో.. హైదరాబాద్ విషయంలో రాజీ పడాలని సోనియా గాంధీ ఎన్నో సార్లు చెప్పారు. కానీ.. నేను ఎప్పుడూ రాజీ పడలేదు..అది నా చిత్తశుద్ధి అని కేసీఆర్ అన్నారు.బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. డీలిమిటేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా బ్రిటిషర్లు భారత్, పాకిస్థాన్‌ను వేరుచేసినట్టు అత్యంత చెత్త విధానంతో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను వేరుచేశారంటూ తేజస్వి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలోనే ఉన్న కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సహా 16మంది రాష్ట్ర ఎంపీలు ఎవరూ దానిపై కనీసం అభ్యంతరం తెలుపకుండా మౌనంగా ఉన్నారని.. అదే పార్లమెంట్‌లో మన ఎంపీలు ఉండుంటే తేజస్వి సూర్య మాట్లాడిన మాటలకు రణరంగం చేసేవాళ్లు అని పార్టీ అంతర్గత సమావేశంలో అభిప్రాయపడ్డారు.

ఈ 16 మంది కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణలో పుట్టలేదా? వాళ్లకు తెలంగాణ పౌరుషం లేదా? అని ప్రశ్నించారు. ఎంపీ తేజస్వి సూర్య అనే వెధవ మాట్లాడిన మాటలను ఎందుకు ఎండగట్టలేదని నిలదీశారు. అదే ఒక్క బీఆర్ఎస్ ఎంపీ ఉన్నా పార్లమెంట్‌లో క్షమాపణ చెప్పించేటోళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండి పౌరుషంగా లేకుండా వ్యవహరించారని మండిపడ్డారు. ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని వ్యవసాయ రంగం నుంచి ఇతర అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా నిలబెట్టామని కేసీఆర్ తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం భూముల కబ్జాల్లో నంబర్‌వన్, కూలగొట్టడంలో నంబర్‌వన్‌గా నిలబెట్టే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయలేని స్థితిలో చేతకానితనంతో ఉన్నదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్లు లేకపోవడం వల్ల రైతన్నలు పడుతున్న ఇబ్బందులు చూస్తుంటే తీవ్రంగా బాధ అవుతుందని అన్నారు. చిల్లర కూతలు, చిల్లర మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి, మంత్రులను చూస్తే జాలి వేస్తుందని అన్నారు. ఇక ఈ అంతర్గత సమావేశంలోనే జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ కార్యవర్గానికి పరిచయం చేశారు.



# రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన కొనసాగిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వీటిపై రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించామని తెలిపారు. ప్రతి ప్రజా సమస్యను ఐడెంటిఫై చేస్తామని పేర్కొన్నారు. త్వరలోనే కేసీఆర్ అధ్యక్షతన మరో సమావేశం ఉంటుందని వెల్లడించారు. ప్రజా సమస్యలపై ఇక నుంచి ఉధృతంగా పోరాడాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగిన రాష్ట్ర కార్యకవర్గ సమావేశంలో కీలక తీర్మానాలు చేశామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అన్నివర్గాలకు ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం చేశామని పేర్కొన్నారు. అరాచక కాంగ్రెస్ పాలనకు సంబంధించి భేటీలో నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. తెలంగాణలో సబ్బండ వర్గాలు, సకల జనులకు ధన్యవాదాలు చెబుతూ తీర్మానం చేశామని అన్నారు. సమావేశం సందర్భంగా కీలక విషయాలను చర్చించామని తెలిపారు. కేసీఆర్ పార్టీ ఏర్పాటుకు దారి తీసిన పరిస్థితులు వివరించారని పేర్కొన్నారు. రైతుబంధు తీసుకొచ్చి రైతులను ఆదుకోవడాన్ని ఐరాస ప్రశంసించిందని చెప్పారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని అన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు సరిగ్గా జరగడం లేదని తెలిపారు. ఏ ఆంక్షలు లేకుండా మక్క, జొన్న పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంట కొనుగోళ్లు సరైన రీతిలో చేపట్టకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. పంట కొనుగోళ్లు త్వరగా చేసేలా ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడంపై సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్థాన్ విభజనతో పోలుస్తూ పార్లమెంటులో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించామని కేటీఆర్ తెలిపారు. పార్లమెంటులో బీఆర్ఎస్ లేని లోటు స్పష్టంగా కనిపించిందని అన్నారు. తేజస్వి మాట్లాడిన సమయంలో సభలో ఒక్క బీఆర్ఎస్ ఎంపీ ఉన్నా అతనితో క్షమాపణలు చెప్పించి ఉండేవాళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీల నిష్క్రియాపరత్వంపై సమావేశంలో నిరసన వ్యక్తమైందని చెప్పారు. బీజేపీ ఉద్దేశపూర్వకంగానే మహిళా బిల్లుకు అడ్డుపుల్ల వేసిందని కేటీఆర్ విమర్శించారు. మహిళా బిల్లుకు మద్దతుగా ఆనాడే బీఆర్ఎస్ తీర్మానాలు చేసి పంపిందని చెప్పారు. మహిళా రిజర్వేషన్లపై కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేశామని తెలిపారు. సర్ పై కూడా కూలంకషంగా సమావేశంలో చర్చించామని కేటీఆర్ తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో 95 లక్షలు, బిహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించారని పేర్కొన్నారు. త్వరలోనే తెలంగాణలో కూడా సర్ మొదలు కాబోతుందని వెల్లడించారు. సర్ విషయంలో కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని కేసీఆర్ దిశానిర్దేశర చేశారని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో దొంగ ఓట్లు సృష్టించి గెలిచారని తెలిపారు. సర్ విషయంలో పార్టీ శ్రేణులు క్రియాశీలకంగా ఉండాలని కేసీఆర్ సూచించారని చెప్పారు. బూత్ లెవల్ టు స్టేట్ లెవల్ క్రియాశీలకంగా పనిచేయాలని తీర్మానం చేశామని తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదు, పార్టీ కమిటీలపైనా సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర కమిటీ మినహా మిగతా అన్ని కమిటీలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. కొత్త కమిటీలను తొందరలోనే చేస్తామని చెప్పారు. స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో మెంబర్‌షిప్ కార్యక్రమం చేపడతామని అన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండు పద్ధతుల్లో సభ్యత్వ నమోదు చేస్తామని చెప్పారు. రాశి కంటే.. వాసి ముఖ్యమని కేటీఆర్ అన్నారు. క్వాలిటేటివ్‌గా మెంబర్‌షిప్ చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. బీఆర్ఎస్ నాయకత్వం తెలంగాణకు రక్షణ కవచంలా నిలబడాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ముఖ్య కార్యకర్తలకు, నాయకులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. దీనికి సంబంధించి త్వరలోనే షెడ్యూల్ వెల్లడిస్తామని అన్నారు.కవిత 'టీఆర్ఎస్' పేరుతో పెట్టిన కొత్త పార్టీపై కేటీఆర్ స్పందించారు. చాలా పార్టీలు వస్తుంటాయి.. పోతుంటాయని ఎద్దేవా చేశారు. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న పార్టీలు చాలా తక్కువ అని పేర్కొన్నారు. కొత్త పార్టీని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కేసీఆర్ గురించి చాలా మంది మాట్లాడుతున్నారని.. వాటిని కూడా పట్టించుకోనక్కర్లేదని చెప్పారు.



# బిఆర్ఎస్‌కు గతమే..భవిష్యత్ లేదు

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది.. భవిష్యత్ లేదని, ఉద్యమ సమయంలో అప్పుడు ఎలా మాట్లాడినా ప్రజలు సహించారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్‌గా మాట్లాడారు. కవిత కొత్త పార్టీ ఏర్పాటుపైనా ఆయన స్పందించారు. కేసీఆర్ కుటుంబమంతా ఒక్కటే అని విమర్శించారు. వాళ్లు తెచ్చిపెట్టుకున్న నటనను ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పార్టీకి మనుగడ లేదు. అధికారంలో ఉన్న పదేళ్లు కూడా అలాగే మాట్లాడారు. కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలతో సంబంధాలు లేవు. కేసీఆర్ విశ్రాంతిలో ఉన్న ప్రజాప్రతినిధి. ఆయన చావును నేనెందుకు కోరుకుంటానన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉంటేనే మాకు మంచిది. ఆయన మర మనిషో కాదో.. కుటుంబ సభ్యులకే తెలుసు. వివక్ష లేని పాలన మాది.. మాకు ప్రతిపక్షమే లేదు అని సీఎం అన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుపట్టలేదని సీఎం అన్నారు. సాంకేతిక లోపాలున్నాయని మాత్రమే చెప్పిందని.. నివేదిక ఆధారంగా చర్యలు వద్దని కోర్టు చెప్పిందన్నారు. కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ తర్వాతే చర్యలు ఉంటాయన్నారు.మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్యంపై తాను ఎప్పుడూ నెగటివ్‌గా ఆలోచించలేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ తనకు రాజకీయ ప్రత్యర్థి మాత్రమేనని, శత్రువు కాదని అన్నారు. కేసీఆర్ ఆరోగ్యంగా ఉండటం తనకే మంచిదని, రాజకీయంగా ఎదుర్కోవడం సులభమవుతుందని వ్యాఖ్యానించారు. విశ్రాంతి తీసుకుంటున్న ప్రజా ప్రతినిధి గురించి చెడు కోరుకోవడం తన స్వభావం కాదని తెలిపారు. కేసీఆర్‌కు గాయమైనప్పుడు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించానని, అసెంబ్లీకి వచ్చినప్పుడు కూడా ఆయన్ను కలిసి యోగక్షేమాలు అడిగానని రేవంత్ రెడ్డి తెలిపారు. రాజకీయంగా విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా గౌరవం ఉందని పేర్కొన్నారు. కేసీఆర్‌కు చెడు జరగాలని ఆయన కుటుంబ సభ్యులే కోరుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ బతికి ఉంటే తమకు అధికారం రాదని ఆయన కుటుంబ సభ్యులే భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే కేటీఆర్ ముఖ్యమంత్రి కావాలని మంత్రులతో ప్రకటనలు చేయించారని ఆరోపించారు. అధికార పంపకాల విషయంలో తేడాలు రావడంతో కుటుంబంలో విభేదాలు వచ్చాయని అన్నారు. అయితే, వాళ్లంతా ఒక్కటేనని వ్యాఖ్యానించారు.

అనుబంధ సంఘాలను ప్రభుత్వంపై రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను ఇప్పటికే రెండుసార్లు ఓడించానని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్‌కు ఓటమి కొత్త విషయం కాదని, అలాగే గెలుపు కాంగ్రెస్ పార్టీకి కొత్త కాదని అన్నారు. మహేష్ గౌడ్ వర్సెస్ కేసీఆర్‌గా జరిగిన స్థానిక సంస్థల పోరులో కూడా కేసీఆర్ ఓటమి చవిచూశారని గుర్తు చేశారు. తాము వివక్ష లేకుండా ప్రభుత్వం నడుపుతున్నామని, అన్ని వర్గాల ప్రజలకూ సమన్యాయం చేస్తూ పాలన కొనసాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం

హైదరాబాద్: అసెంబ్లీ ప్రాంగణం పార్లమెంట్ తరహాలో పనితీరు ఉండేలా అవసరమైన మార్పులు చేపట్టాల్సి ఉందని సిఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అసెంబ్లీలో చేపట్టాల్సిన పనులపైన శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులకు పలు సూచనలు చేసారు. ఈసందర్భంగా పార్లమెంట్ తరహా లో అసెంబ్లీ ప్రాంగణం ఉండాలని అభిప్రాయపడ్డారు. సభ గౌరవం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మెంబర్స్ కి మరింత ప్రైవసీ ఉండాలన్నారు. పబ్లిక్ గార్డె లో మెంబర్స్ కోసం క్లబ్ ఏర్పాటు చేయాలన్నారు. మెంబర్స్ కోసం వాకింగ్ ట్రాక్,క్రీడల కోసం ఏర్పాట్లు ఉండాలన్నారు. వచ్చే సెషన్ నాటికి సెంట్రల్ హాల్ సిద్ధం కావాలని అన్నారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో ఉండాలని సిఎం రేవంత్ గతంలోనే సూచనలు చేశారు. హెరిటేజ్ భవనాలకు నష్టం జరగకుండా చర్యలు ఉండాలని కూడా సూచించారు. అసెంబ్లీ ప్రాంగణం భద్రతని పటిష్టం చేయాలన్నారు.

## బెంగాల్ ప్రచారం ముగించిన ప్రధాని

కోల్‌కతా: బెంగాల్‌లో ఎన్నికల ప్రచారం ముగిసింది. 29న రెండోవిడత ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో 27న సాయంత్రం ప్రచారం ముగిసింది. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి. ఈ క్రమంలో ప్రధాని మోడీ ప్రచారం ముగిసంది. భాజపా అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో నేడు చివరి ర్యాలీలో పాల్గొన్నానని.. మళ్లీ బెంగాల్‌లో భాజపా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్రానికి తిరిగి వస్తానని ఆశిస్తున్నట్లు తెలిపారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామన్నారు. అదే ఉత్సాహంతో నేడు తాను వెళ్తున్నట్లు పేర్కొన్నారు. తాను హెలిప్యాడ్ దిగి వస్తుంటే దాదాపు 2 కిలోమీటర్ల దూరం వరకు ఇరువైపులా ప్రజలు ఎదురుచూస్తూ ఉన్నారని అన్నారు. తనను ఆశీర్వదించడానికి వేలాదిమంది ప్రజలు వస్తారని ఊహించలేదని సంతోషం వ్యక్తంచేశారు. బెంగాల్‌లోని బారక్‌పుర్‌లో నిర్వహించిన ప్రచారంలో ఈ వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లోకి ప్రవేశించి.. భాజపాలో చేరిన తర్వాత ఓ కార్యకర్తగా పార్టీ ఏది చేయమన్నా చేశానని ప్రధాని వెల్లడించారు. ఎన్నికల బాధ్యతలు స్వీకరించడం కూడా ఇందులో భాగమేనని అన్నారు. తనకు ప్రత్యేకంగా ఓ కుటుంబం అంటూ ఏదీ లేదని.. దేశ ప్రజలే తన కుటుంబమని పేర్కొన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా తాను దేశంలోని ప్రతి ప్రాంతంలో పర్యటిస్తున్నానని..ఈ రోడ్‌షోలే తనకు పుణ్యయాత్రలని వ్యాఖ్యానించారు. వారు అధికారంలోకి రావడానికి కారణమైన 'మా-మాటి-మనుష్' నినాదాన్నే టీఎంసీ నేతలు విడిచిపెట్టారని ప్రధాని ఆరోపించారు.

## కోర్టుపై తనకు నమ్మకం పోయింది

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం విధానం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసును విచారిస్తున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఎదుట హాజరుకావడానికి ఆయన నిరాకరించారు. ఈ మేరకు ఆయన న్యాయమూర్తికి ఒక లేఖ రాస్తూ, కోర్టుపై తనకు 'నమ్మకం పోయిందని' సంచలన వ్యాఖ్యలు చేశారు. తన అంతరాత్మ ప్రభోదం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేజ్రీవాల్ వెల్లడించారు. 'న్యాయం జరుగుతుందన్న ఆశలు ఆవిరయ్యాయి. అందుకే మహాత్మా గాంధీ చూపిన సత్యాగ్రహ మార్గంలో నడవాలని నిర్ణయించుకున్నాను. వ్యక్తిగతంగా గానీ, కనీసం నా తరఫు న్యాయవాది ద్వారా గానీ విచారణకు హాజరుకాను' అని ఆయన లేఖలో పేర్కొన్నారు. అయితే, చట్టపరంగా తనకు ఉన్న హక్కుల ప్రకారం ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే, సోమవారం విచారణకు కేజ్రీవాల్ గైర్హాజరు కావడంతో హైకోర్టు తదుపరి ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఒకవైపు బెంగాల్ ఎన్నికల వేడి, మరోవైపు కేజ్రీవాల్ చుట్టూ తిరుగుతున్న ఈ న్యాయ వివాదాలు దేశ రాజకీయాల్లో వేడిని పెంచుతున్నాయి.మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌తో పాటు ఇతర నిందితులను ట్రయల్ కోర్టు గతంలో విడుదల చేసింది. దీనిని సవాలు చేస్తూ సీబీఐ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారిస్తున్నారు. అయితే, ఈమె గతంలో కేజ్రీవాల్ అరెస్ట్‌ను సమర్థిస్తూ తీర్పునిచ్చారని, అలాగే ఆమె కుటుంబ సభ్యులకు ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయని ఆరోపిస్తూ.. ఈ కేసు నుంచి ఆమె తప్పుకోవాలని కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. గత ఏప్రిల్ 20 ఈ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ కొట్టివేశారు. 'న్యాయమూర్తుల నిజాయతీని లిటిగెంట్లు విచారించలేరు.

## పెరిగిన బంగారం ధరలు



ముంబై: బంగారం ధరలు మరోమారు పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం హైదరాబాద్ మార్కెట్‌లో సోమవారం ఉదయం పది గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,54,420 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,41,550 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,15,820 వద్ద ట్రేడ్ అవుతోంది.

# శంకర్‌పల్లిలో ప్రైవేట్ కంపెనీలో ప్రమాదం








శంకర్‌పల్లి: ఏప్రిల్ 27: (మన సాక్షి):

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రముఖ నిర్మాణ సంస్థకు చెందిన ప్రాజెక్ట్ సోమవారం మధ్యాహ్నం సుమారు రెండున్నర గంటల సమయంలో ఈ ప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా వీసిన తీవ్ర గాలుల ప్రభావంతో, భద్రతా ప్రమాణాలు పాటించినప్పటికీ భారీ క్రేన్ అదుపుతప్పి కూలిపోవడంతో అక్కడి పరిస్థితి విషాదకరంగా మారింది. ఈ ఘటనలో ఐదుగురు కార్మికులు మృతి చెందినట్లు సమాచారం. మరో 11 మందికి తీవ్రంగా గాయపడగా, వారిని సమీప ఆసుపత్రిలో అత్యవసర చికిత్స కోసం తరలించారు. గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాద తీవ్రతను దృష్టిలో ఉంచుకుంటే, మృతుల సంఖ్య పెరిగే అవకాశంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ప్రాజెక్ట్ పనిచేస్తున్న కార్మికులు ఎక్కువగా ఇతర రాష్ట్రాలకు చెందినవారిగా తెలుస్తోంది. ప్రమాదం జరిగిన సమయంలో వాతావరణ పరిస్థితులు అకస్మాత్తుగా మారి గాలి వేగం తీవ్రంగా పెరగడం ప్రధాన కారణంగా భావిస్తున్నారు. సమాచారం ప్రకారం, క్రేన్ కు అవసరమైన భద్రతా లాకింగ్ వ్యవస్థ అమలులో ఉన్నప్పటికీ, అనూహ్యంగా వచ్చిన గాలుల తీవ్రత కారణంగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. యాజమాన్యం వెంటనే స్పందించి సహాయక చర్యలను ప్రారంభించింది. గాయపడిన వారికి తక్షణ వైద్యం అందించడమే కాకుండా, సంఘటనా స్థలంలో రక్షణ చర్యలను వేగవంతం చేసింది. క్రేన్ కింద ఎవరైనా చిక్కుకుని ఉన్నారాఅనే విషయంపై కూడా పరిశీలనలు కొనసాగుతున్నాయి. సంఘటన స్థలానికి చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, మొయినాబాద్ డిసిపి యోగేష్ గౌతమ్ చేరుకొని ప్రమాద స్థలిని పరిశీలించి, యాజమాన్యంతో మాట్లాడి ఆరా తీశారు. వారి వెంట సీఐ మీర్ ముదసర్ అలీ, ఎస్ఐలు ఉన్నారు.

## వేసవి శిక్షణను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం ఏప్రిల్ 27,మన సాక్షి:



వేసవికాలంలో క్రీడలలో ఇచ్చే శిక్షణను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ క్రీడాకారులను కోరారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన క్రీడల సమాఖ్య సూర్యాపేట వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి ఉచిత కబడ్డీ క్రీడ శిక్షణ ను సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతి యువకులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా క్రీడలపై దృష్టి పెట్టి క్రీడల్లో నైపుణ్యతను చాటాలని తెలిపారు. క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని కోరారు. సర్పంచ్ దున్న శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి పాఠశాలకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేసిందని తెలిపారు. సందర్భంగా క్రీడా శిక్షణ నిర్వాకులు పి డి నాగేశ్వరరావును పలువురు వక్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలగూరి నాగరాజు,నడిగూడెం మండల కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ చనగాని కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ నడిగూడెం మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, వార్డు సభ్యులు నాగవరం సరస్వతి రాము, నాయకులు కాసాని శివకృష్ణ, నడిగూడెం ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు షేక్ మీరాజుద్దీన్, షేక్ ఇంతియాజ్ వ్యాయామ ఉపాధ్యాయులు చింతల రమేష్ రిటైర్డ్ ఉపాధ్యాయులు యలక వెంకటరెడ్డి, క్రీడాకారులు తుంగం మల్లికార్జున్,పల్లపు గోపాల్,సమద్, పి.అంజన్ గౌడ్,యూత్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

గరిడేపల్లి, ఏప్రిల్ 27,మన సాక్షి:



గరిడేపల్లి మండలంలో అబ్బిరెడ్డి గూడెం గ్రామపంచాయతీ ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అరులైన వ్యవసాయ కార్మికులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంవత్సరానికి 25000 ఇస్తామని హామీ ఇచ్చి అధికారులు కొచ్చి రెండున్నర సంవత్సరాలైనా అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు వెంటనే వ్యవసాయ కార్మికులందరికీ సంవత్సరానికి 12,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఇఫలమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సువర్ణ సైదమ్మ రోశమ్మ గోవాడ కుమారి నిర్మల వెంకటరమణ చిలక బత్తిని సుజాత సునీత నీ ఎంకమ్మ మరియమ్మ సైదమ్మ హామీనా లక్ష్మి మార్కపుడి వీరస్వామి నాగమణి సాయి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ బారి నుండి మన పిల్లలను మనమే కాపాడుకోవాలి

తుంగతుర్తి,ఏప్రిల్ 27, మన సాక్షి:



తుంగతుర్తి మండలంలోని పలు వీధులలో ప్రజా సదస్సుల ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి క్షుణ్ణంగా తెలియపరిచే విధంగా తెలియ పరుస్తున్న ఎస్పై క్రాంతి కుమార్ మాదకద్రవ్యాలు గాంజా ఇలాంటి డ్రగ్స్ బారి నుండి మన పిల్లలను మన సమాజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న ఐదవ అంశం పిల్లల భద్రత మాదకద్రవ్యాల నిర్మూలన సందర్భంగా ఎస్పీ ఆదేశాల మేరకు తుంగతుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ నగర్ కాలనీ నందు మాదకద్రవ్యాల నిర్మూలనపై తుంగతుర్తి పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మాదకద్రవ్యాలను గంజాయి లాంటి డ్రగ్స్ ను నిర్మూలించాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని దీనికి సంబంధించిన సమాచారాన్ని పోలీసు వారికి అందించాలని తెలియజేశారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

గరిడేపల్లి,ఏప్రిల్ 27,మన సాక్షి:




రాష్ట్రవ్యాప్తంగా200శాస్త్రవేత్తబృందాలుఏప్రిల్ 27 నుండిమే 23 వరకు'రైతు ముంగింట్లోశాస్త్రవేత్తు' కార్యక్రమంద్వారా రైతులకుసేవలు, అందిస్తార నివ్యవసాయశాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఇందులో భాగంగా ప్రొఫెర్ సర్జయశంకర్ రైగతే లంగాణరాష్ట్ర వ్యవసాయవిశ్వవిద్యాలయం ( పి జె టి ఏ యు )తెలంగాణ వ్యవసాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో,సూర్యాపేటజిల్లా, హుజూర్నగర్ యోజకవర్గంలోని తెలంగాణ రైతువిజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయశాస్త్రవేత్తలు డాక్టర్ సుకుమార్, శ్రీనివాస రే డ్డి నేతృత్వంలో""రైతుముంగింట్లోశాస్త్రవేత్తలు" కార్యక్రమం గరిడేపల్లి మండలం, పొనుగోడు గ్రామంలో,27 తేదీన ఘనంగాప్రారంభమైంది. రసాయన ఎరువుల (ముఖ్యంగా యూరియా) మితిమీరినవాడకం వల్లనేలసారం తగ్గిపోతుందని, దీనివల్లకలిగేఅనర్థాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ సుకుమార్,శ్రీనివాసరెడ్డి రైతులకు అవగాహనకల్పించారు. రసాయన మందుల పిచికారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నూతన వరివంగడాలు, సేంద్రియ వ్యవసాయం, పంటమార్పిడిపై శిక్షణఇచ్చారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల వ్యవసాయ అధికారి ప్రీతంకుమార్,( ఏ ఈ ఓ ) మనోజు నీటినిపొదుపు గావాడుకుంటూ, పంటలసాగును ప్లానుచేసుకోవాలని సూచించారు. పొనుగోడు,గ్రామ సర్పంచ్ కటకం రమేష్,కటకంగోపయ్య, సుందరి నాగేంద్రబాబు, దేవిరెడ్డి, లింగయ్య, సత్యానారాయణరెడ్డి, రైతులుపెద్దసంఖ్యలోపాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

చింతపల్లి,ఏప్రిల్ 27,మన సాక్షి:



ఎండ తీవ్రత మెండుగా ఉండడంతో చింతపల్లి మండల పరిధిలోని చాకలిసేరుపల్లి గ్రామంలో సోమవారం జరుగుతున్న ఉపాధి పనులను స్థానిక సర్పంచ్ మాచర్ల శ్రీశైలం, గ్రామపంచాయతీ కార్యదర్శి కస్తూరి నాగ సుధాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. చేస్తున్న పనులను వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు జాగ్రత్తలు వహించాలని ఉపాధి కూలీలకు సూచించారు. సరియైన సమయంలో పనులకు వెళ్లి ఉపాధి నిబంధనల ప్రకారం తమ పనులు సక్రమంగా పూర్తి చేసుకుని ఇంటికి తిరిగి రావాలన్నారు. ఎండలు మెండుగా ఉండడంతో వడదెబ్బ లాంటి అనారోగ్యాలకు గురికాకుండా, సరిపడ నీటిని ఎప్పటికప్పుడు తాగుతూ,పనులు చేసుకోవాలన్నారు. అదేవిధంగా అదేవిధంగా ఆరోగ్య కేంద్రం నుండి ఒ ఆర్ఎస్ ను కూడా అందించడం జరుగుతుంది కావున నీటిలో కలుపుకొని తీసుకొని ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.. ఈ సందర్భంగా సర్పంచ్ మాచర్ల శ్రీశైలం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో, ఆశా వర్కర్లు, ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

వెల్దండ,ఏప్రిల్ 27, మన సాక్షి:



వెల్దండ మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన కాటమోనీ మహేష్ కిడ్నీ మార్పిడి చికిత్స నిమిత్తం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మానవత్వంతో స్పందించి ఆస్పత్రి ఖర్చులకు గాను తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 10,000 రూపాయల ఆర్థిక సాయాన్ని గ్రామ ఉప సర్పంచ్ దోబ్బల రాజీవ్ మరియు వీరబొమ్మ బుచ్చిబాబు,వంశీ బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తిరుపతయ్య, భరత్, మోహన్, స్వామి తదితరులు పాల్గొన్నారు. కష్టకాలంలో ఆపన్న హస్తం అందించిన ఉప్పల వెంకటేష్ ఈ సందర్భంగా మహేష్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శికి ఘన సన్మానం

వెల్దండ ఎప్రిల్ 27, మన సాక్షి:



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా వెల్దండ మండల కేంద్రానికి చెందిన నక్కరకంటి శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం హైదరాబాద్ లో భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆత్మకూరి కాంతి కిరణ్ నియామక పత్రాన్ని అందజేశారు. మండల కేంద్రంలో సోమవారం శ్రీనివాసులు ను వెల్దండ మండలం సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మట్ట చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు, శరత్ ,గణేష్ ,ఆర్ శ్రీను ,జానీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# అలుపెరగని పోరాటంతో రాష్ట్రాన్ని తెచ్చిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ

**చింతపల్లి.ఏప్రిల్ 27,మన సాక్షి:**



అలుపెరగని పోరాటంతో రాష్ట్రాన్ని తెచ్చిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గులాబీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై బిఆర్ఎస్ జెండాను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్రు రామారావు ఉలుపాల శేఖర్ రెడ్డి,ఉలుపాల పురుషోత్తం రెడ్డి, సిమర్ల శ్రీను యాదవ్,దాసరి తిరుపతయ్య,వీరమల్ల వెంకటయ్య,గంటెల ఆంజనేయులు, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, రెడ్డి పద్మ పరమేష్,దాసరి కళమ్మ ముత్తయ్య, శివర్ల పర్వతాలు యాదవ్,బిఆర్ఎస్ నాయకులు రాశిక పాండయ్య,శివర్ల రాములు, మెరిక శంకరయ్య,శివర్ల ఆంజనేయులు, శివర్ల రమేష్,రాశిక శిరీష్,మర్రు జనార్ధన్ రావు,మెండె రాములు,రాశిక గణేష్,సందె శంకర్,సందె పవన్,సందె మహేష్, సందె వెంకట్,జాహంగీర్, మునగాల అశోక్,కలగోని కిరణ్, జక్కుల శాయిలు,మెరిక రాములు, సందె చంద్రయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# గోమాతకు గౌరవం దక్కాలి

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 27,మన సాక్షి:**



హైందవ సమాజం తల్లిగా భావించే గోమాతకు ప్రత్యేక గౌరవం దక్కాల్సిన అవసరం ఉందని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం, సిద్దిపేట జిల్లా. పీఠాధిపతులు, విశ్వబ్రహ్మ శ్రీ వీరధర్మజ స్వామి, బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ప్రధాన కార్యదర్శి బోనకుర్తి విఠల్ పేర్కొన్నారు. సోమవారం గో సమ్మాన్ ఆహ్వాన అభియాన్ పిలుపు మేరకు బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ మహిపాల్ రెడ్డికి గోమాతలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో గోమాతను రక్షించేందుకు గోవధ నిషేధం చట్టం ఉన్నప్పటికీ ఎక్కడ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం నిర్బంధంగా గోవధ నిషేధం చట్టాన్ని అమలు చేయాలన్నారు. అంతేకాకుండా గోమాతకు ప్రత్యేక గౌరవాన్ని కల్పించాలన్నారు. గుహతులకు పాల్పడే వారికి, గోవుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారికి జీవిత ఖైదు వంటి కఠినమైన శిక్షలను అమలు చేయాలన్నారు.

గోశాలలకు స్థానిక పరిశ్రమల నుండి సిఎస్ఆర్ నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పతంజలి యోగ సమితి హైదరాబాద్ పశ్చిమ జిల్లా యువ ప్రభారి పుట్ట వినయ్ గౌడ్, బీరంగూడ గోశాల రాజస్థానీ గేర్ మండలి సభ్యులు దీపక్, పరమేశ్వర్, బచనారాం,ఓం ప్రకాష్, రాకేష్, లక్ష్మణ్, చేతన్, కైలాస్ మీనా, ముఖేష్ పూరి, గోకుల్ సింగ్, రామావుతార్, శుక్లాలాల్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్ర అభివృద్ధి

**చింతపల్లి,ఏప్రిల్ 27,మన సాక్షి:**



బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రయాణించిందని రోటి గడ్డ సర్పంచ్ నేనావత్ రాజు నాయక్ పేర్కొన్నారు. సోమవారం చింతపల్లి మండల పరిధిలోని బి ఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రోటి గడ్డ తండాలో ఘనంగా సర్పంచ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్ నాయక్, నేనావత్ శ్రీనివాస్ నాయక్ రవి,లక్ష్మణ్,వినోద్ కుమార్, వెంకటేష్,హరియా రామ్ చరణ్, వంశీ, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**పటాన్చెరు, ఏప్రిల్ 27,మన సాక్షి:**



పటాన్‌చెరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు కే. సత్యనారాయణ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గూడెం మధు, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్, గడీల శ్రీకాంత్ తో కలిసి బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ, 26 సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజల సంక్షేమం మరియు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాల సాధనకే అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం ప్రజల ఆశయాలకు అనుగుణంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని

సంపాదించిందని పేర్కొన్నారు. ప్రజలతో నిరంతర అనుబంధం కొనసాగించడం ద్వారానే పార్టీ మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్, నర్రా భిక్షపతి, తొంట అంజయ్య, కోమరగూడెం వెంకటేష, సురేందర్ ధనరాజ్ గౌడ్ గుండమొల్ల రాజు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు యంపిఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం

**చింతపల్లి,ఏప్రిల్ 27,మన సాక్షి:**



బిఆర్ఎస్ పార్టీ తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని చాకలి షేర్ పల్లి గ్రామ సర్పంచ్ మాచర్ల శ్రీశైలం పేర్కొన్నారు. సోమవారం చింతపల్లి మండల పరిధిలోని చాకలి షేర్ పల్లి గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఆ గ్రామంలో ఘనంగా గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాచర్ల శ్రీశైలం మాట్లాడుతూ, గత పది సంవత్సరాల కాలంలోనే తెలంగాణ రాష్ట్రం ఎంత సస్యశ్యామలంగా ఉన్నదని, అది కేసీఆర్ తోనే సాధ్యమైంది అన్నారు. అనంతరం గ్రామంలోని ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల శ్రీను, పగడాల వెంకటేష్, పుప్పాల బాలయ్య,బో ల గోని మల్లయ్య గౌడ్, బూడిద శ్రీశైలం,పుప్పాల జగదీష్, మధ్యలో వెంకటయ్య, లింగం, సతీష్, జంగయ్య, ఉడుత మల్లేష్ అయిలయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



**మేడ్చల్, ఏప్రిల్ 27, మన సాక్షి:**

మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కీసర సర్కిల్ శామీర్‌పేట డివిజన్ దేవరయాంజాల్ గ్రామానికి చెందిన తుర్కపల్లి నాగరాజ్‌కు ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పథకం ద్వారా మంజూరైన రూ.60 వేల చెక్కును జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఆర్థికంగా అండగా నిలిచే గొప్ప సంక్షేమ పథకమని తెలిపారు. అనారోగ్యంతో చికిత్స పొందిన పేద కుటుంబాలు సంబంధిత వైద్య రసీదులు సమర్పిస్తే వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్, శ్రీ సీతారామ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పేండం లక్ష్మినారాయణ, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పిన్నింటి ధర్మారెడ్డి, నాయకులు మిర్యాలకర్ సాయి కుమార్, నానిగళ్ళ శ్రీనివాస్, దాసరి గోవింద్ రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 27,మన సాక్షి:**




చందానగర్ డివిజన్‌లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మాజీ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ సామ వెంకట్ రెడ్డి, చందానగర్ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధనలో ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్ర అభివృద్ధికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మల్లికార్జున్ శర్మ, శ్రీకాంత్, రాజన్న, సలీం,చందర్ రావు,గౌస్, రామ రావు, బాబా, దివ్య రెడ్డి, సునీత, ప్రమోద్, సగేష్ రెడ్డి, శ్రీనివాస్, శివ శంకర్, ఇబ్రహీం, అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ హాస్పిటల్ ప్రారంభం

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 27,మన సాక్షి:**



కొండాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ పీజేఆర్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ హాస్పిటల్ ను సోమవారం ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, లక్ష్మీనారాయణ, ప్రవీణ్ రెడ్డిగార్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ వివాదాల్లోకి మహిళా ప్రజాప్రతినిధులను లాగొద్దు..!

**పటాన్చెరు,ఏప్రిల్ 27,మన సాక్షి:**




సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యారెడ్డి తన రాజీనామాపై వస్తున్న ప్రచారాలను ఖండించారు. తాను ఎవరితోనూ రాజీనామా చేస్తానని ఎక్కడా చెప్పలేదని, అనవసర ప్రచారాలు చేయవద్దని స్పష్టం చేశారు. తనను రాజీనామా చేయమని చెప్పే హక్కు తనను గెలిపించిన ప్రజలకే ఉందని తెలిపారు. గుమ్మడిదల మున్సిపాలిటీలో కొనసాగుతున్న రాజకీయ పరిణామాలపై స్పందించిన ఆమె, రాజకీయ సవాళ్లు ఏవైనా ఉంటే వాటిని రాజకీయంగానే ఎదుర్కోవాలని పేర్కొన్నారు. మహిళా ప్రజాప్రతినిధులను వివాదాల్లోకి లాగడం సరికాదని సూచించారు. చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి మధ్య ఉన్న అంశాలను వారు తామే చూసుకోవాలని, ఆ విషయాలతో తనకు సంబంధం లేదని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పనిచేయడమే తన లక్ష్యమని తెలిపారు. అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పరిశీలన

**రామసముద్రం,ఏప్రిల్ 27,మన సాక్షి:**



మండల అభివృద్ధి అధికారి లతీఫ్ ఖాన్ సోమవారం మాలేనత్తం స్వర్ణ గ్రామకార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రిజస్టర్ లను పరిశీలించారు అరికల గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు,దిగువచెరువు ఫీడర్ ఛానల్ పనులను ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరెడ్డితో కలిసి జలదార జలహారతి దిగువచెరువు పనులను పరిశీలించి సందర్శించారు. మాలేనత్తం చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు,గ్రీన్ అంబాసిడర్ మరియు పంచాయతీ అభివృద్ధి అధికారి కి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి లతీఫ్ ఖాన్ అరికెల గ్రామ కార్యదర్శి మధుకర్ రెడ్డి స్వర్ణగ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 27,మన సాక్షి:**

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి డివిజన్‌లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ అయిన కొమిరిశెట్టి సాయిబాబా బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ ఎత్తిన జెండాను దించకుండా పట్టుదల, నిబద్ధతతో ముందుకు సాగి ఎన్నో కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొని లక్ష్యాన్ని సాధించిన ఉద్యమ వీరుడు కేసీఆర్ దశాబ్దాల పాటు సాగిన స్వరాష్ట్ర పోరాటాన్ని విజయవంతం చేసి తెలంగాణ అస్థిత్వాన్ని ప్రపంచానికి చాటిన పార్టీ భారత రాష్ట్ర సమితి అని అన్నారు. సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోరాగం జంగయ్య యాదవ్,హరిశంకర్ యాదవ్, దారుగుపల్లి నరేష్, అంజమ్మ, రమేష్ గౌడ్, నారాయణ, రాజుముదిరాజ్, శామ్లెట్ శ్రీనివాస్, పరమేష్, అశోక్ యాదవ్, అనిల్ సింగ్, మధు, ఖాదర్ ఖాన్, మక్బూల్, వెంకట్ రెడ్డి, సురేష్, తహర్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మ ప్రతీక బిఆర్ఎస్ పార్టీ

**పటాన్చెరు, ఏప్రిల్ 27,మన సాక్షి:**



పటాన్చెరు నియోజకవర్గంలోని అమీన్పూర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ ప్రజల ఆత్మ ప్రతీక బీఆర్ఎస్ పార్టీ అని అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని.. అమీన్పూర్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కడితో మొదలైన బి ఆర్ ఎస్ ప్రస్థానం, ఉధృతమై ఉప్పెనగా మారి స్వరాష్ట్ర కలను సాకారం చేసిందన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు కేసీఆర్ నాయకత్వంలో పోరాడి సాధించుకున్న తెలంగాణను.. దశాబ్ది కాలంలో దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత బిఆర్ఎస్ కి దక్కిందన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల సభ్యత్వం బి ఆర్ ఎస్ కు ఉందన్నారు. అందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ తో మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల భేటీ

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 27, మన సాక్షి :**



నారాయణపేట జిల్లా నూతన మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డితో సోమవారం ఆయన ఛాంబర్ లో భేటీ అయ్యారు. జిల్లా డీఎంఏసీ సభ్యులు అదనపు కలెక్టర్ కు పూల మొక్క ఇచ్చి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ ప్రకారం అర్హులైన జర్నలిస్టుల కు అక్రిడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ విషయం లో కమిటీ సభ్యులు బాధ్య తాయుతంగా వ్యవహరిం చాలని, పారదర్శకంగా ఈ ప్రక్రియ జరిగేలా చూడాల న్నారు. త్వరలోనే జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో డీపీఆర్ఓ రషీద్ డీఎంఏసీ సభ్యులు భీంసేన్ రావు, శ్రీధర్ రావు, అవుటి రాజశేఖర్, నారాయణ, రఫీ పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ ని విమర్శించే స్థాయి ఒంటెద్దుకు లేదు..!

- ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**సూర్యాపేట,ఏప్రిల్ 27,మన సాక్షి:**



వార్డ్ మెంబర్ గా కూడా గెలవలేని బిఆర్ఎస్ నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి రాష్ట్ర స్థాయి వేదికలో రాష్ట్ర నీటిపారుదల పౌర సంబంధాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని విమర్శించడాన్నీ ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సోమవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.హుజూర్నగర్ కు చెందిన ఒక వ్యక్తి టిఆర్ఎస్ లో చేరుతున్న సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై దుర్మార్గంగా మాట్లాడడం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తుందన్నారు. ఆయన సొంత గ్రామం అనంతరంలో 12 వార్డులకు 9 వార్డులను కాంగ్రెస్ గెలుచుకుందని సర్పంచ్ మామిడి శోభ 474 మెజార్టీతో గెలిచిందని, అలాగే శాసనసభ ఎన్నికల్లో, ఎంపీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ మెజార్టీ వచ్చిందన్నారు. గ్రామంలో ఏమి చేయలేక ఒక ముఠాగా ఏర్పడి దోచుకున్న చరిత్ర ఒంటెద్దు నరసింహారెడ్డిది అన్నారు. ముఖ్యమంత్రి మంత్రులపై అర్ధరహిత విమర్శలు చేస్తే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని అన్నారు. ఆయనకు దమ్ముంటే కాంగ్రెస్ ఏ వార్డులోనైనా రాజీనామా చేస్తుందని తిరిగి ఆ వార్డులో పోటీ చేసి గెలవాలని అన్నారు. రియల్ ఎస్టేట్ , కాంట్రాక్టులు చేసి సంపాదించింది నిజం కాదా చెరువు లో ఉన్న మీ భూమికి ఎన్వోసీ ఇవ్వకుంటే అధికారిని ట్రాన్స్ఫర్ చేయించిన చరిత్ర నీది కాదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా,ఎంపీగా,మంత్రిగా కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై చేసిన విమర్శలను తాము వదిలేది లేదని ఈ విషయంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టు నోటీసులు కూడా అందిస్తామన్నారు.ఒంటెద్దు నరసింహారెడ్డి వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్లో ఒంటెద్దు నరసింహారెడ్డి పై ఫిర్యాదు చేశారు. ఈ విలేకరుల సమావేశం లో మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్,పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, నాయకులు అంజాద్ అలీ, కొడపల్లి దిలీప్ రెడ్డి, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, ఎలిమినేటి అభినయ్,
సురేష్ రావు, రమేష్, రహీమ్, తో పాటు పలువురు కౌన్సిలర్ లు పపాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేస్తాం..!

**కొల్చారం, ఏప్రిల్ 27,మన సాక్షి:**



బిఅర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను కొల్చారం మండల ఘనంగా నిర్వహించారు. 2001 కెసిఆర్ ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 26వ ఆవిర్భావ వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌరీ శంకర్ మాట్లాడుతూ నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువత విభాగం అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు, సీనియర్ నాయకులు ముత్యం గారి సంతోష్, పలాట దుర్గాప్రసాద్, సర్పంచులు, ఉప సర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డ్ మెంబర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా కో అప్షన్ ఎన్నిక

**ఆమనగల్లు,ఏప్రిల్ 27,మన సాక్షి:**



ఆమనగల్లు మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల నియామక ప్రక్రియ సోమవారం విజయ వంతంగా పూర్తైంది.మున్సిపల్ కార్యాలయ భవనంలో సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 11 గంటలకు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా నలుగురిని కో-ఆప్షన్ ద్వారా ఎంపిక చేశారు.జనరల్ మహిళ నుంచి కండె సీతారాములమ్మ, జనరల్ నుంచి చుక్క అల్లాజీ గౌడ్,మైనారిటీ మహిళ నుంచి హలీమా బేగం,మైనారిటీస్ సాధారణ నుంచి శ్రీ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్‌లను సభ్యులుగా ఎంపిక చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు.ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్,అధ్యక్షత వహించగా కమిషనర్ శంకర్ నాయక్, పర్యవేక్షణలో కార్యక్రమం సజావుగా సాగింది.

## సత్యం కుటుంబానికి చేయూత

**గోదావరిఖని,ఏప్రిల్ 27,మన సాక్షి:**



బాధలో ఉన్న కుటుంబానికి ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ఆదుకునేందుకే విహెచ్ ఆర్ ఫౌండేషన్ ఉందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గత కొన్నేళ్ల నుంచి మానవసేవే మాధవసేవ పరమావధిగా ప్రతి ఒక్కరికి సేవ చేస్తూ ఆపదలో ఆదుకుంటున్నారు వ్యాల్ల హరీష్ రెడ్డి. వీహెచ్ఆర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఇదే క్రమంలో రామగుండం నియోజకవర్గం పరిధిలోని పాలకుర్తి మండలం పుట్నూర్ గ్రామానికి చెందిన పడాల సత్యం గౌడ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక కాలు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న గులాబీ నేత వెంటనే ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉన్న వారి వెంటే ఉంటానంటూ గత కొన్నేళ్లుగా అన్ని వర్గాల ప్రజల తలలో నాలుకగా మెదులుతున్నారు. ఆయన వెంట పుట్నూరు గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఫౌండేషన్ ప్రతినిధులు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బి.ఆర్ అంబేద్కర్ కమిటీకి పోలే అంజయ్య విరాళం

**వెల్దండ ఎప్రిల్ 27,మన సాక్షి :**



వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి చెదురుపల్లి గ్రామానికి చెందిన పోలే మీసాల అంజయ్య దంపతులు తమ వంతు సహాయంగా రూ. 14500 రూపాయల విరాళం సోమవారం తన నివాసంలో అంబేద్కర్ యువజన సంఘం కమిటీ అధ్యక్షులు బసవయ్య ఆధ్వర్యంలో కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. అదే విధంగా..చెర్కూర్ బచ్చల కూర శ్రీనివాసులు రూ.5 వేల రూపాయలు విరాళం అందించారు. అనంతరం కమిటీ సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు కొమ్ము పర్వతాలు, కోశాధికారి కొమ్ము జెలెంధర్, సలహాదారులు పకాడీ జగదీశ్వర్, కమిటీ సభ్యులు పడాల వెంకటేష్,కొమ్ము రవి,పకాడి శశి కుమార్, కొమ్ము భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమ కట్టడం తొలగింపు



**గోదావరిఖని,ఏప్రిల్ 27,మన సాక్షి:**

రామగుండం ఏరియా-1 పరిధిలోని గంగానగర్‌లో గల సింగరేణి సంస్థకు చెందిన విలువైన స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను అధికారులు తొలగించారు.స్థానిక గంగానగర్‌లోని నాక్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ముందున్న సింగరేణి ఖాళీ స్థలంలో లింగంపల్లి రాజశేఖర్, దుర్గం స్రవంతి అనే వ్యక్తులు అనధికారికంగా తడకల పందిరి వేసి ఆక్రమణకు పాల్పడ్డారు. ఈ విషయం అధికారుల దృష్టికి రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమగ్ర విచారణ జరిపి ఆక్రమణలను తొలగించాలని నిర్ణయించారు. వన్ -టౌన్ పోలీస్ సహకారంతో ఈ ఆపరేషన్ నిర్వహించారు. జేసీబీ సహాయంతో ఆక్రమిత స్థలంలోని తడకల పందిరిని కూల్చివేసి, స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 1-టౌన్ పోలీసు సిబ్బందితో పాటు, సింగరేణి ఎవిక్షన్ అండ్ డిమోలేషన్ కమిటి వపాల్గొన్నారు. సింగరేణి సంస్థకు చెందిన స్థలాలను ఆక్రమించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## మున్సిపాలిటీ కో ఆప్షన్ ఎన్నికల్లో బీజేపీ - కాంగ్రెస్ కుమ్మక్కు



**ఆమనగల్లు, ఏప్రిల్ 27,మన సాక్షి:**

ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం లో సోమవారం కో అప్షన్ ఎన్నికలు నిర్వహించారు.కో ఆప్షన్ ఎన్నికల్లో బీజేపీ - కాంగ్రెస్ పార్టీలు మరోసారి అనైతికంగా జత కట్టాయని పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్ ఎనమల్ల రమేష్ ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీకి కౌన్సిలర్ ల సంఖ్య బలం ఉన్నప్పటి కూడా రెండు జాతీయ పార్టీల సమన్వయంతో కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు.ఇది ముమ్మాటికి కూడా హేయమైన చర్య అంటూ ఈ బీజేపీ - కాంగ్రెస్ పార్టీలు అవలంబిస్తున్న దోరణను మున్సిపాలిటీ ప్రజలు గమనిస్తున్నారని వారికి మున్ముందు రాజకీయ భవిష్యత్తు ఉండదని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, అనంతుల సైదులు గౌడ్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లండం యాదయ్య,శివ,లు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**వెల్దండ,ఏప్రిల్ 27,మన సాక్షి:**

జాతీయ కుటుంబ సంక్షేమ పథకాన్ని అర్హులు సద్వినియోగపరుచుకోవాలని వెల్దండ ఎంపీడీవో కృష్ణయ్య తెలిపారు.సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబాన్ని పోషించ వ్యక్తి ఒక స్మృతిగా మరణిస్తే ఆ కుటుంబానికి నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ వర్తిస్తుందని, 2023 ఏప్రిల్ 1 తర్వాత మరణించిన వారి కుటుంబ సభ్యులు అర్హులైన వారు మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకొని, జిరాక్స్ సెట్లను ఎంపీడీవో కార్యాలయం అందజేయాలని తెలిపారు. ఈ పథకం ద్వారా 18 సంవత్సరాల నుంచి 59 ఏళ్ల మధ్య వయసు గల వ్యక్తులు మరణిస్తే 20 వేల సహాయం అందుతుందని ఎంపీడీవో తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 27, మన సాక్షి :**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి. ఆమె హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ అదనపు కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 23 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణీంద్ర రెడ్డి అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం

**కొడంగల్,ఏప్రిల్ 27,మన సాక్షి:**



కొడంగల్ నియోజకవర్గం వ్యాప్తంగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదేశానుసారంగా సోమవారం నాడు లొట్టిగుండ తండా, నంద్యా నాయక్ తండ, దేవరపాస ల్యాద్, పోల్కంపల్లి, గోకపాసల్వాద్, దౌల్తాబాద్, కౌడిడ్, మాటూర్, కొడంగల్, దుద్యాల వివిధ గ్రామాలలో బి ఆర్ ఎస్ పార్టీ 26వ . ఆవిర్భావ దినోత్సవం వేడుకలను బి ఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు బిఆర్ ఎస్ జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ కవిత పాండు నాయక్, గిరిజ మంజులాల్ నాయక్, మాట్లాడుతూ, పార్టీ కోసం నిరంతరం శ్రమించిన నాయకులను కార్యకర్తలను పార్టీ ఎప్పటికీ గుర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లోటి గుండా తండా, మాజీ సర్పంచ్, కవిత పాండు నాయక్, గిరిజ మంజులల్ నాయక్, గోపాల్ నాయక్, చందర్ నాయక్,రామ్ రెడ్డి, సోమయ్య,, వెంకటప్ప, హమ్మి బాయ్, రవి నాయక్, రాజు నాయక్, మాజీ సర్పంచ్ బీమ్లు, అశోక్, మాజీ ఎంపిటిసి, కేశవరెడ్డి, మల్లేష్ ముదిరాజ్, హనుమంతు, మాజీ వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బీములు, ఆశప్ప, బి ఆర్ఎస్ పార్టీ మాజీ యూత్ ప్రెసిడెంట్ మడిగి శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడిసిన్ విద్యార్థినికి అండగా నిలిచిన మార్కెట్ చైర్మన్



**వెల్దండ,ఏప్రిల్ 27,మన సాక్షి :**

వెల్దండ మండల పరిధిలోని గ్రామపంచాయతీలోని కళ్యాణ వాడు తండాకు చెందిన నిరుపేద గిరిజన మెడిసిన్ విద్యార్థినికి కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ రూ. 30 వేల రూపాయలను సోమవారం విద్యార్థిని తండ్రి బానావత్ శంకర్ నాయక్ కు నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ సమక్షంలో అందజేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి సంవత్సరం 30 వేల రూపాయలను అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థులకు చదువులో రాణించడానికి ఆర్థికంగా అండగా నిలబడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్ గుప్తా, బిచ్చ నాయక్,పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని వృద్ధురాలు మృతి

**ఆర్మూర్, ఏప్రిల్ 27,మన సాక్షి:**



నిజామాబాద్ జిల్లా ఆలూరు మండలం మచ్చర్ల గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు స్టౌ మంటలు అంటుకొని తీవ్రంగా గాయపడిన కమ్మరి లింగు భాయ్ (83) అనే వృద్ధురాలు చికిత్స పొందుతూ సోమవారం మరణించారు.పోలీసులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 19వ తేదీన లింగు భాయ్ తన ఇంట్లో స్టౌపై నీళ్లు కాగబెట్టుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు ఆమె చీర కొంగుకు మంటలు అంటుకున్నాయి. క్షణాల్లో మంటలు ఒంటికి వ్యాపించడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్న ఆమె, పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందారు.మృతురాలి కుమారుడు కమ్మరి సాయన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, కేసును దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.వయసు మళ్లిన వృద్ధురాలు ఇలా ప్రమాదానికి గురై మరణించడంతో కుటుంబీకులు కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్ విడుదల..!

**వెల్దండ,ఎప్రిల్ 27,మన సాక్షి :**



వెల్దండ మండల కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వివిధ ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ గోడపత్రికను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈనెల 29న బొల్లంపల్లి గ్రామపంచాయతీ చల్లపల్లి గ్రామంలో జరుగు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ బీసీ రాష్ట్ర జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారని, గౌరవ అతిథులుగా డాక్టర్ చారకొండ డాక్టర్ వెంకటేష్, బైరి నరేష్, మరియు సింగర్స్ మా పల్లె శంకర్, జల్లి కృష్ణ, ఎమ్మెస్ రాజులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, కావున మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుట్ట రాంరెడ్డి, మొక్తాల శేఖర్, నాగులు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, నిరంజన్, కొమ్ము నాగయ్య, పోలే అశోక్,గండికోట రాజు, హనుమంతు నాయక్, సక్రు నాయక్, జగదీశ్వర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జన గణన స్వీయ నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్..!

## - స్వీయ గణనను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 27 మనసాక్షి :-**



జన గణన ప్రక్రియలో భాగంగా జిల్లా పాలనాధికారి (కలెక్టర్ )సీ హెచ్ ప్రియాంక సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్వీయ నమోదు చేసుకున్నారు.జన గణనలో ఎవరికి వారు స్వయంగా వివరాలు నమోదు చేసుకునేలా అందుబాటు లోకి తెచ్చిన ఆన్ లైన్ వెబ్ సైట్ హెచ్టిటిపి:/ఎస్ ఈ. సెన్సస్. జి ఓ వి. ఇన్ ద్వారా తన వివరాలను నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జన గణన ప్రక్రియను సులభంగా, సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం డిజిటల్ స్వీయ గణన విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఆన్లైన్ ద్వారా ప్రజలు తమ వ్యక్తిగత, కుటుంబ వివరాలను వెబ్ పోర్టల్ లో కానీ , మొబై ల్ యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే వెసులు బాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 26 నుండి మే 10వ తేదీ వరకు స్వీయ నమోదు చేసుకోవ చ్చని సూచించారు. జన గణనకు సంబంధించిన సమాచారాన్ని 05 నిమిషాల వ్యవధిలో పూర్తి చేసుకోవ చ్చని అన్నారు. వివరాలు నమోదు చేసిన అనంతరం ప్రత్యేకమైన సెల్ఫ్ ఎన్యుమరే షన్ ఐడి జారీ చేయబడుతుందని తెలిపారు. ప్రభుత్వంచే నియమించ బడిన ఫీల్డ్ ఎన్యుమరేటర్లు మే 11 నుంచి జూన్ 09వ తేదీ మధ్యకాలంలో క్షేత్రస్థా యిలో ఇంటికి వచ్చిన సమ యంలో వారికి సెల్ఫ్ ఎన్యు మరేషన్ ఐ.డి నెంబర్ తెలి యజేయాలని సూచించారు.ప్రజలు తమ వివరాలను ప్రస్తుతం ఆన్లైన్ పోర్టల్ ద్వారా స్వీయ నమోదు చేసుకుంటే,ధృవీకరణ సమయంలో వారు ఇంట్లో భౌతి కంగా ఉండాల్సిన అవసరం ఉండదని, ఆన్లైన్‌లో నమో దు చేసిన సమాచారాన్ని సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐ.డి ద్వారా ఎన్యూమరేటర్ పరి శీలించి ధృవీకరిస్తారని అన్నారు. ప్రతి ఒక్కరి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా కల్పించారు. సంక్షేమ పథకా లను సమర్ధవంతంగా అమలు చేస్తూ, సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ఎంతగానో దోహదపడే జన గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, జిల్లాలో ఈ ప్రక్రియ విజయవంతం అయ్యేందుకు సహక రించాలని కలెక్టర్ కోరారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**గోదావరిఖని,ఏప్రిల్ 27,మన సాక్షి:**



ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు. వార్డు సందర్శనలో భాగంగా సోమవారం 48 వ డివిజన్ చంద్రబాబు కాలనీ , కెసిఆర్ కాలనీ ,సాయి నగర్ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పోరేటర్ రేణికుశీట్ల నిర్మల తిరుపతి తో కలిసి పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామగుండం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ , నగర పాలక సంస్థ పాలక వర్గశీ చేస్తున్న ప్రయత్నానికి సహకరించాలని కోరారు. కాలువల్లో, రోడ్లపై చెత్త వేయడశీ వలన పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో పాటు అనారోగ్యకర పరిస్థితులు నెలకొంటున్న విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలని అన్నారు.చెత్త బహిరంగ ప్రదేశాలలో వేస్తే రూ 500/- జరిమానా విధిస్తామని అదే పునరావృతమైతే సదరు ఇంటికి మున్సిపల్ సేవలు నిలిపివేస్తామని హెచ్చరించారు. ఖాళీ స్థలాలను కూడా యజమానులు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఖాళీ స్థలాల్లో పొదలు పెరిగినా , నీళ్ళు నిలిచినా చట్ట రీత్యా సదరు స్థలాల యాజమనులపై చర్య తీసుకుంటామని అన్నారు . ఈ సంధర్భంగా ఒక చోట దారి మూసుకుపోయే విధంగా అడ్డంగా పెరిగిన పిచ్చి చెట్లు , పొదలు జె సి బి తో తొలగించి శుభ్రం చేయించారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ దాసరి సాంబమూర్తి , టి పి ఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , ఎ ఇ రాశీజీ , వార్డ్ ఆఫీసర్ అజయ్ , వాటర్ సప్లయ్ ఇంచార్జ్ శశి , వర్క్ ఇన్స్పెక్టర్ గోపీ కృష్ణ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ ,సానిటరీ జవాన్ సంపత్ , మెప్మా ఆర్ పి లు , స్వచ్ఛ భారత్ మిషన్ ఎకో వారియర్స్ బృందం , తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నిక

**అందోలు, ఏప్రిల్ 27,మన సాక్షి :**



జోగిపేట లయన్స్ క్లబ్ 2026--27 సంవత్సరానికి గాను నూతన కమిటీ అధ్యక్షునిగా జిఆర్. మధు సూదన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రాత్రి జోగిపేటలోని లయన్స్ క్లబ్ భవనంలో సీనియర్ సభ్యుడు ఎస్.నారాయణరెడ్డి ఎలక్షన్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరించగా, డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ ఎస్.రవీందర్ గౌడ్ పర్యవేక్షణలో క్లబ్ అధ్యక్షుడు రవిశేఖర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా జీఆర్ మధుసూధన్‌రెడ్డి, కార్యదర్శిగా మున్నూరు మల్లేశం, కోశాధికారిగా గడ్డమీది సంతోష్ కుమార్, ఉపాధ్యాక్షుడిగా కొత్త శ్రీనివాస్, జీఎస్‌టీ కన్వీనర్‌గా ఎం. పద్మ నాభరెడ్డి, మెంబర్ షిప్ కమిటీ చైర్మన్‌గా ఎస్.నారాయణ రెడ్డి, పీఆర్‌ఓగా ఎ.రాంబాబు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా డాక్టర్ రవీందర్‌రెడ్డి, ఎస్.కృష్ణారెడ్డి,ఎస్.జగన్మోహన్‌రెడ్డి, డాక్టర్ అనంతరెడ్డి,డాక్టర్ జగదీశ్వర్, హరినారాయణ వర్మ, ఎం.జగన్మోహన్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యత్వ రుసుములు సకాలంలో చెల్లించాలి 2026--27 సంవత్సరానికి గాను ఎన్నికైన నూతన కమిటీ ఆధ్వర్యంలో క్లబ్ సేవా కార్యక్రమాలు జూలై 1వ తేది నుంచి కొనసాగుతాయని డిస్ట్రిక్ట్ లయన్స్‌క్లబ్ పీఆర్‌ఓ డాక్టర్ అనంతరెడ్డి తెలిపారు.త్వరలో (ఇన్‌స్టాలేషన్ నైట్) ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఉంటుందని సభ్యులు తెలిపారు. సకాలంలో సభ్యత్వ రుసుమును సభ్యులందరూ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్పర్సన్ మాజీ అధ్యక్షులు హరినారాయణ వర్మ, ఎ.రాంబాబు, మాణిక్‌రెడ్డి, సభ్యులు జాన్‌పాల్, కొత్త శ్రీనివాస్, విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**శివంపేట, ఏప్రిల్ 27,మన సాక్షి:**

శివంపేట మండలంలోని ఆయా గ్రామాల్లోనూ బి ఆర్ ఎస్. పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నాయకులు కార్యకర్తలు జెండాలను గ్రామాలను ఎగురవేసి ఘనంగా వేడుకలను నిర్వహించుకున్నారు.చిన్న గొట్టిముక్కల గ్రామంలో సర్పంచ్ ఎస్ నారాయణరావు ఉప సర్పంచ్ పాపయ చారి. నాయకులు ఎల్ నర్సింగరావు. ఎంవి కిషన్ రావు. నరేందర్. మగ్గంపూర్. లో సర్పంచ్ సోమ కృష్ణవేణి మాజీ సర్పంచ్ సోము అశోక్. గోమారంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు. కుంట లక్ష్మణ్ మైపాల్ రెడ్డి బిక్షపతి రెడ్డి నరసింహారెడ్డి. పిలుట్లలో. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు. వెంకటేష్ యాదవ్ చింత స్వామి వెంకటేష్ యాదవ్. రత్నాపూర్ లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు. వేమారెడ్డి. పోతుల్లా బొగుడ గ్రామంలో మాజీ సహకార సంఘం మాజీ డైరెక్టర్ పెంటా గౌడ్.. గుండ్లపల్లి లో మాజీ సర్పంచ్ పెంచల శ్రీనివాస్ యాదవ్ సదానందం సత్యనారాయణ గౌడ్. శివంపేట్ లో సర్పంచ్ ఆర్ వెంకటేశం. నాయకులు ఎండి మన్సూర్. బి క్యా తండాలో. సర్పంచ్ విజయ్ నాయక్ మోహన్ నాయక్ హమ్యా నాయక్. సర్పంచ్ గైనభేటి ప్రవీణ్ గౌడ్. ఆయా గ్రామాల్లోనూ టిఆర్ఎస్ పార్టీ ఆవిరి బావ దినోత్సవ వేడుకలను జెండాలను ఎగురవేసి ఘనంగా వేడుకలను నిర్వహించుకున్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు జెండాలను ఆవిష్కరించి ఆనంద ఉత్సవాల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు.

# అనాధలకు

## బిస్కెట్లు,అరటి పండ్లు పంపిణీ

**శివంపేట,ఏప్రిల్ 27,మన సాక్షి:**



శివంపేట మండలంలోని మగ్గంపూర్ లో ఉన్న బేతని ఆశ్రమంలో అనాధలకు వికలాంగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు వికలాంగులకు ఉచితంగా వైద్య పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.వారికి కిట్లు అరటి పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ,శివంపేట మండల వైద్యాధికారి డాక్టర్ సాయి సౌమ్య, డి.ఎస్.పి నరేందర్ గౌడ్,ఎస్సై మధుకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు భావన,శ్రీనివాస్, ఫాదర్ సజీవరికిస్,విద్యార్థులు అనాధలు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# టోల్ ఫ్రీ నంబర్స్ వాల్ పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్..!

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 27, మన సాక్షి :**



మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యం లో బేటీ బచావో బేటీ పడావో పథకం అమలులో భాగంగా ప్రభుత్వం ఉచిత సహాయం కొరకు ఏర్పాటు చేయబడిన హెల్ప్ లైన్ నంబర్స్ కు సంబందించిన వాల్ పోస్టర్ జిల్లా కలెక్టర్ సి ఎచ్. ప్రియాంక సోమవారం విడుదల చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ ఉచిత టోల్ ఫ్రీ నంబర్స్ ను విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణీంద్ర రెడ్డి, అదనపు కలెక్టర్ రెవె న్యూ శ్రీను, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజేందర్ గౌడ్, డి.పి.ఆర్.ఓ.రషీద్ ఏ.ఓ.శ్రీధర్, జిల్లా అధికారు లు,జిల్లా మహిళా సాధికార త కేంద్రం కోఆర్డినేటర్ నర్సి ములు, జెండర్ స్పెషలిస్టులు అనిత, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.పిలు ప్రజల్లో అవగాహన కల్పించాలి



**గోదావరిఖని,ఏప్రిల్ 27,మన సాక్షి:**

జనాభా లెక్కల స్వీయ గణన , స్వచ్ఛ సర్వేక్షణ్ పౌర స్పందన నమోదు చేయడం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కూడా మెప్మా ఆర్ పి లు సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం మెప్మా సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ మెప్మా ఆర్ పి లు ఇంటింటికి తిరుగుతూ ఏక కాలంలో ఈ మూడు ప్రక్రియలను పూర్తి చేయడానికి అవకాశం ఉందని అన్నారు. సిబ్బంది అందరూ తప్పనిసరిగా స్వీయ గణన విధానం ద్వారా జనాభా లెక్కల్లో తమ వివరాలు నమోదు చేసుకోవడంతో పాటు ఇతరులను ప్రోత్సహించాలని అన్నారు. రామగుండం నగరం రాబోయే స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఉత్తమ స్థానంలో నిలిచేందుకు ఎక్కువ సంఖ్యలో పౌరులు తమ ప్రతిస్పందన ఆన్ లైన్ లో నమోదు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే ఓటరు జాబితా లో ఉన్న పేర్లలో ఎవరైనా మరణించినా , శాశ్వతంగా మారినా గుర్తించి వారి పేర్లను తొలగించడం, అర్హులైన పౌరులు జాబితాలో ఉండేలా చూసుకోవడం లక్ష్యంగా కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పూర్తి చేయాలని బూత్ లెవెల్ అధికారులుగా పని చేస్తున్న మెప్మా ఆర్ పి లను ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి , మెప్మా టి ఎం సి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

**గోదావరిఖని,ఏప్రిల్ 27,మన సాక్షి:**



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నిత్యం రోడ్ ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోతున్నారని అధికారులు నిర్లక్ష్యం వీడి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకురాలు సోమవారపు లావణ్య డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి ప్రగతి నగర్ లో ద్విచక్ర వాహనం ఆటోకు ఢీకొట్టడంతో ప్రగతినగర్ కి చెందిన ఒకే కుటుంబానికి చెందిన వారికి రెండు కాళ్లు, తలకు గాయాలు అయ్యాయని తెలుసుకుని సోమవారం వారిని పరామర్శించారు. వారి ఆర్యోగ స్థితి ని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాలకు నిలయమైన ప్రగతినగర్ రహదారిని పరిశీలించారు. ఈ సందర్బంగా సోమారపు లావణ్య మాట్లాడుతూ ఆర్ ఎఫ్ సి ఎల్ రోడ్, ప్రగతినగర్ రోడ్ లో స్పీడ్ నియంత్రణ లేక, సరైన సైన్ బోర్డ్స్ లేక పోవడంతో సామాన్య ప్రజలు ప్రాణాలు నిమిషంలో పోతున్నాయని అన్నారు.గంజాయి, మద్యం మత్తులో వాహనాలు నడుపుతుతూ అమాయక ప్రజలు ప్రాణాలు తీస్తున్నారని అన్నారు.ఈ రహదారిలో స్పీడ్ బ్రేకర్స్, ట్రాఫిక్ సైన్ బోర్డ్స్, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.

# జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక బాధ్యతలు

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 27 మనసాక్షి :-**



నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్ గా సీ.హెచ్. ప్రియాంక సోమవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో బాధ్య తలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. నూత నంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక ను జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, ఏవో శ్రీధర్, జిల్లా అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలు, బొకేలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చౌడేశ్వరి మాతకు మహిళల సామూహిక కుంకుమార్చన



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 27, మన సాక్షి:**

నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో కన్నుల పండుగగా కొనసాగుతున్న శ్రీ చౌడేశ్వరి మాత కుంభోత్సవ ఉత్సవాలు ఎంతో ఘనంగా కొనసాగుతున్నాయి. అమ్మవారి ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారికి కుంకుమ పసుపు పంచామృత అభిషేకం మహా అలంకరణ నిర్వహించారు. అమ్మవారి ఆలయం ముందు మహిళల చేత వేదపండితులు వెంకుశాస్త్రి మంత్రోచ్ఛారణలతో మహిళలచే సామూహిక కుంకుమార్చన చేపట్టారు. అనంతరం దార్మిక సందేశాన్ని ఇస్తూ ఆధిపరాశక్తి చౌడేశ్వరి మాతకు కుంకుమార్చన చేపట్టడంతో మహిళల సకల కోరికలు నెరవేరడమే కాకుండా వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడి పంటలతో ప్రజలు సుభిక్షంగా ఉంటారని అన్నారు. అనంతరం ఆలయం నుండి జల్ది బిందె కార్యక్రమానికి బయలుదేరి గ్రామ చివరిలో ఉన్న చెరువు నుండి నీటి జనాలను తీసుకువచ్చి అమ్మవారికి అభిషేకం చేపట్టారు. 28న మంగళవారం కుంభోత్సవ కార్యక్రమం పురందరులచే విశేష కార్యక్రమం చేపట్టేందుకు దేవాంగ సమాజం సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దత్తత కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్..!

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 27, మన సాక్షి :**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక , బాలల భద్రత వారం (ఏప్రిల్ 27 నుంచి వచ్చే నెల 2 వరకు ) కార్యక్రమాలలో భాగంగా మహిళాభి వృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం కలెక్టరేట్ ప్రాంగణం లో ఏర్పాటు చేసి న దత్తత సహాయ కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ సీ. హెచ్. ప్రియాంక ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ట్లాడుతూ జిల్లాలో పిల్లల్ని దత్తత తీసుకునే వాళ్ళు చట్టపరంగా, ఎలాంటి చట్టపరమైన సమస్యలు తలెత్తకుండా తీసుకోవాలని తెలిపారు.ఒకవేళ చట్టాన్ని అతిక్రమించి పిల్లల్ని అమ్మడం, కొనడం చేసినట్లయితే తర్వాత ఎదురయ్యే చట్టపరమైన పర్యవసానాలను గురించి వివరించారు. పిల్లలని దత్తత తీసుకోవాలనుకునే వారు దత్తత సహాయ కేంద్రంలో పూర్తి వివరాలను తెలుసుకొని సంబంధిత గైడ్ లైన్స్ ప్రకారం దత్తత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను, డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, కార్యాలయ ఉద్యోగులు కరిష్మా, నర్సిములు, డీ సీ పి యూ, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వార్షిక ఆదాయా జీవనోపాదుల ప్రణాళిక డ్రగ్స్ పై అవగాహన

**రామసముద్రం,ఏప్రిల్ 27,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఏపీఎం సాంబశివ ఆధ్వర్యంలో సోమవారం 2026-27 సంవత్సరం వార్షిక ఆదాయ జీవనోపాదుల ప్రణాళిక మరియు డ్రగ్స్ మహమ్మారీ పై డ్వాక్రా సంఘ సభ్యులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాలు సభ్యులు బ్యాంక్ లలో రుణాలు పొందిన తరువాత వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చేసుకోవాలని, ముందు మాదిరి పది మంది గ్రూప్ సభ్యులు కలిసివస్తే బ్యాంక్ వాళ్ళు రుణాలు ఇచ్చేవారిని ఇప్పుడు ఆ వెసులుబాటులేదని, ఒక్క సభ్యురాలకు లోన్ మంజూరు చేయడం జరుగుతుందని,లోన్ ఎందుకు తీసుకుంటారని బ్యాంక్ వాళ్ళు అడగడం జరుగుతుందని, పొదుపు సంఘ సభ్యులు ఆవులు, వ్యాపారాలు నిర్వహిస్తామని బ్యాంక్ వారికి తెలియజేయాలని వారు గ్రామాలకు విచ్చేసి వీరికి వ్యవసాయ భూమి ఉందా, వ్యాపారం చేయడానికి అర్హులవతార అని విచారణ చేసి అటు తరువాత లోన్ మంజూరు చేయడం జరుగుతుందని సంఘ సభ్యులకు తెలియజేసారు, ముఖ్యంగా డ్రగ్స్ మహమ్మారీ వల్ల రంగుల కలలతో సాగిపోవాల్సిన యువత ప్రస్తుతం మత్తు ఊబిలో కూరుకుపోతుందని, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాల్సిన వయస్సులో మత్తు కు బానిసవుతున్నారని, ఒకప్పుడు మహానగరాలకే పరిమితమైన మాదక ద్రవ్యాలవినియోగం నేడు పల్లెలకు కూడా ఎగబాకుతొందన్నారు. గ్రామాలు, పట్టణాల్లో డ్రగ్స్ జోలికి వెళ్లకుండా యువత,ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు.ఈ సమావేశంలో ఏ పీ ఎం సాంబశివ, డ్వాక్రా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**ఊర్కొండ, ఏప్రిల్ 28,మన సాక్షి:**



ఊర్కొండ మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగాబిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.నియోజకవర్గ ప్రజలకు ఉ పార్టీ శ్రేణులకు బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం శు భాకాంక్షలు తెలిపారు.ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత, రథసారథి కేసీఆర్ బీఆర్ఎస్‌ను స్థాపించారు అని అన్నారు.ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం నెరవేరింది అన్నారు.అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం కృషి చేసి,కుట్రలు ప్రలోభాలతో ఉద్యమాన్ని ఆపాలని కాంగ్రెస్ చూసింది అని,రాష్ట్రం సిద్ధించాక కేసిఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యమైంది అని అన్నారు. 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ సర్కార్ ఎన్నో సమస్యల్ని పరిష్కరించింది. ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ నిలిచిపోయింది అని పేర్కొన్నారు.కేసీఆర్ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణను సాధించుకోవడంతోపాటు అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణను దేశంలోనే ముందు వరుసలో నిలిపడం జరిగిందన్నారు.ఉద్యమం నుంచి పుట్టిన పార్టీకి ప్రజలే బలం. ప్రజలే భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీ 26 ఏళ్ల సేవలను స్మరించుకుంటూ, భవిష్యత్తులో మరింత శక్తివంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో.బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు,వార్డు మెంబర్ లు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల గ్రామశాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ మరియు మండల నాయకులు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చిన్న గూడూరు ఏప్రిల్ 27,మన సాక్షి:**



మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల అధ్యక్షుడు.డిస్ రాంసింగ్ బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. టిఆర్ఎస్ నాలుగేళ్ల కిందట బీఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెంది నేటికి 25 ఏళ్లు పూర్తి చేసుకుని 26వ సంవత్సరంలో అడుగుపెడుతుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి యూరియా ఇబ్బందులు కలగకుండా చూశారని నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతులకు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కెసిఆర్ ప్రభుత్వంలోని తాగు,సాగునీరు ప్రజలకు సమృద్ధిగా లభించాయని ఆయన కొనియాడారు.రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ప్రతి కార్యకర్త పార్టీ కొరకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో, మండల ప్రధాన కార్యదర్శి,కరే ధారాసింగ్, బీఆర్ఎస్ నాయకులు మన్నె చెన్నయ్య ,గాడిపెల్లి శ్రీనివాస్, చాగంటి శీను, శ్రీనివాస్ రెడ్డి,చెక్కల శ్రీనివాస్ యాఖీ,అంబరీష,గౌరీషా, యాకన్న, లోకేష్,శ్రీ పాల్ ,వార్డు సభ్యులు గంగాధరి అనిల్, సుమన్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు బాధావత్ సురేష్,మరియు 11, గ్రామ పంచాయతీల అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కు అందజేత

**కొల్చారం, ఏప్రిల్ 27,మన సాక్షి:**



కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన నీరుడి యేసుమని గోపాల్ లకు కళ్యాణ లక్ష్మి చెక్కును డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్,తుక్కాపూర్ సర్పంచ్ దొడ్లే ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఆరె రవీందర్ లు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆంజనేయులు, ఉపసర్పంచ్ ఆరే రవీందర్ లు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం అందజేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దొడ్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ అతివేగంతో వ్యక్తికి తీవ్ర గాయాలు..!

**ఆర్మూర్, ఏప్రిల్ 27,మన సాక్షి:**




ఆర్మూర్ పట్టణంలో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. టీచర్స్ కాలనీకి చెందిన సిందే సంజు (35) ఈరోజు ఉదయం 6 గంటల ప్రాంతంలో పని నిమిత్తం స్థానిక కెనాల్ బ్రిడ్జి పక్కన వేచి చూస్తున్నారు. ఆ సమయంలో అంకాపూర్ వైపు నుండి ఆర్మూర్ వైపు వస్తున్న టి ఎస్ 16 ఈహెచ్ 9782 నెంబర్ గల ట్రాక్టర్, అజాగ్రత్తగా అతివేగంగా వచ్చి సంజును బలంగా ఢీకొట్టింది.ట్రాక్టర్ డ్రైవర్ కంది తేజ నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సంజును వెంటనే చికిత్స నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో, వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం ఆయనను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.బాధితుడి భార్య రూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్మూర్ పోలీసులు కేసు నమోదు చేసి,దర్యాప్తు ప్రారంభించారు.

# ఘనంగా వాసవి కన్యక పరమేశ్వరి జయంతి ఉత్సవాలు

**శంకర్‌పల్లి,ఏప్రిల్ 27,మన సాక్షి:**



శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో వాసవి కన్యక పరమేశ్వరి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రీ హనుమాన్ విఠలేశ్వర ఆలయంలో ఉదయం 8 గంటలకు అభిషేకం, 11 గంటలకు కుంకుమార్చన ప్రధాన అర్చకులు రాజేశ్వర్ జోషి ఆధ్వర్యంలో జరిగింది. సాయంత్రం 6 గంటలకు వాసవి మాత అమ్మవారి విగ్రహంతో విఠలేశ్వర ఆలయం నుండి పట్టణ పురవీధుల గుండా ప్రధాన చౌరస్తా వరకు ఊరేగింపు కన్నుల పండగ జరిగింది. మహిళల కోలాటాల విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. రాత్రి భక్తులందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వై ప్రకాష్, 12వ వార్డు కౌన్సిలర్ దండు రాజేశ్వర్, పట్టణ అధ్యక్షుడు దండు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ గోడపత్రిక విడుదల

**వెల్దండ,ఎప్రిల్ 27,మన సాక్షి :**



వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామంలో ఈనెల ఏప్రిల్ 29న సాయంత్రం 06:00 గంటలకు జరుగు నవభారత నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ ఆహ్వాన గోడపత్రికను అంబేద్కర్ యువజన సంఘం చల్లపల్లి ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజ్, గౌరవ అతిథులుగా డాక్టర్ చారకొండ వెంకటేష్, అంబేద్కరిస్టు బైరి నరేష్, మా పల్లె శంకర్,జల్లి కృష్ణ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కావున విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, సలహాదారులు, కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆమనగల్లు,ఏప్రిల్ 27,మన సాక్షి:**

ఆమనగల్లు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్ మండల అధ్యక్షులు పొనుగోటి అర్జున్ రావు ఆధ్వర్యంలో పార్టీ జెండాను కౌన్సిలర్ లు నాయకులు కార్యకర్తలు మధ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ స్థాపన వెనుక ఉన్న లక్ష్యాలను పార్టీ సాధించిన విజయాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరై జై కెసిఆర్ జై బీఆర్ఎస్ జై తెలంగాణ అంటూ నినాదాలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు పాపిశెట్టి రాము, ఎనమల్ల రమేష్, దుడ్డు ఆంజనేయులు,నాగిళ్ళ జగన్, కాలె యశోదమ్మ,పుల్లారెడ్డి అనూష,సీనియర్ నాయకులు ఎంగలి రఘు,కోట శ్రీను,వస్పుల సాయిలు,అనంతుల సైదులు గౌడ్, మంచుకొండ జగదీష్,గుత్తి బాలస్వామి, మాజీ కౌన్సిలర్ రాధమ్మ వెంకటయ్య,యూత్ వైస్ ప్రెసిడెంట్ పూసల భాస్కర్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లందం యాదయ్య, నాయకులు, తోట కృష్ణ,పంతు నాయక్,చంద్రు నాయక్,సాలయ్య, రాముల మహేష్,జంతుక కిరణ్, కాలె విక్రమ్,వితాయిపల్లి రమేష్, గుజ్జరి గోపి,అబ్బు, పుల్లారెడ్డి శ్రీశైలం,శ్రీను నాయక్,శంకర్ నాయక్, గన్య నాయక్,అల్లాజీ, రేపని శివ,లు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదుతో అందరి సమక్షంలో కమిటీ వేస్తాం..!

**ఆమనగల్లు,ఏప్రిల్ 27,మన సాక్షి:**



ఆమనగల్లు పట్టణ కేంద్రంలో గత కొంత కాలంగా ప్రైవేట్ వ్యక్తులు కలిసి అంబేద్కర్ యువజన సంఘం ఎలాంటి తీర్మానం లేకుండా ఇష్టానుసారంగా అంబేద్కర్ యువజన సంఘం కమిటీ వేశామంటూ పత్రికల్లో సోషల్ మీడియాలో ప్రచురింప చేసుకుని ప్రచారం చేసుకుంటున్నారు దీనిని అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు అందరూ తీవ్రంగా ఖండిస్తున్నాము అన్ని కులాలు ఏకతాటిపై తీసుకువచ్చి వాళ్ళ సభ్యత్వ నమోదు ద్వారా నూతన కమిటీ నిర్మాణం చేపడతామని నాయకులు కాలే మలయ్య పసుపుల సాయిలు తెలిపారు. పత్రిక మిత్రులకు తెలియజేస్తున్నా ము ఎలాంటి తీర్మానం లేకుండా కమిటీని పేపర్లో ప్రచురింప చేయకూడదని వారిని కోరుతున్నాము.అతి త్వరలో సభ్యత్వ నమోదు ద్వారా నూతన కమిటీని ఏర్పాటు చేస్తామని వారు పేర్కొన్నారు. ఇలాంటి అసంఘటిత కార్యక్రమాలు చేపడితే చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ మెంబర జంతుక శంకర్ ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి మల్లేష్,యువజన సంఘ నాయకులు నరేందర్,రేవల్లి రాజు,దర్శన్, కృష్ణ,మీసాల శంకర్,శివ,శ్రీను, జగన్,మధన్, మహేష్,కృష్ణ, జంగయ్ లు,పాల్గొన్నారు

# చందనాలంకృతుడైన ఆనంద్ బాగ్ శ్రీవారు..!

## - 108 కలశాలతో శతఘటభిషేకం

**మేడ్చల్ మల్కాజిగిరి ఏప్రిల్ 27,, మన సాక్షి:**



వైశాఖ మాసం శుద్ధ ఏకాదశి ని పురస్కరించుకొని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారు విశేష అభిషేకం సేవ అనంతరం చందనాలంకృతుడైన భక్తులకు దర్శనమిచ్చారు.ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణ చార్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి సందర్భంగా శ్రీహరికీ 108 కలశాలతో శతఘటభిషేకంతో పాటు చందనకాప్పు సేవ నిర్వహిస్తాము. ఇందులో భాగంగా నేటి సోమవారం వైశాఖ శుద్ధ ఏకాదశి ని పురస్కరించుకొని శ్రీవారికి 240 లీటర్ల సుగంధ జలాలు,108 లీటర్ల ఆవుపాలు, పెరుగు, 108 నారి కేళాలు, పంచామృతాలు,15 రకాల పుష్పరసాలు, సుగంధ తైలాలు, సుగంధ ద్రవ్యాలతో అద్భుతా భిషేక సేవ అనంతరం చందన కప్పు సేవ జరిగింది అన్నారు.అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి ఆర్జిత సేవలలో పాల్గొని అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ భక్తబృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సియుబిజెడ్ టోర్నమెంట్ విజేతగా ఎస్‌కేబీఏ..!

**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్ 27, మన సాక్షి:**




అర్బన్ బ్యాడ్మింటన్ అకాడమీలో క్యూబ్ ఛాంపియన్స్ 6 లీగ్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని పోటీలను విజయవంతం చేశారు. ఫైనల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఎస్‌కేబీఏ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. విజేత జట్టుకు ట్రోఫీని నిర్వాహకులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ మేరకు జట్టు లీడర్ కరీం మాట్లాడుతూ బ్యాడ్మింటన్ క్రీడ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఇలాంటి టోర్నమెంట్లు క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. జట్టు సభ్యుల సమిష్టి కృషితోనే విజయం సాధించామని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.నిర్వాహకులు క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. నగరంలో బ్యాడ్మింటన్ క్రీడ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.పాల్గొన్న అన్ని జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజకీయ ఉనికి కోసమే మాజీ ఎమ్మెల్యే అసత్య ప్రచారం

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 27, మన సాక్షి :**




నారాయణపేట జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకేంద్రాలపై మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి చేస్తున్న విమర్శలు అర్ధర హితమని, కేవలం తన రాజకీయ ఉనికిని కాపాడుకోవ డానికే ఆయన రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.సదా శివారెడ్డి తీవ్రంగా ఖండించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే, జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడ టం సరికాదన్నారు. జిల్లాలో కేవలం ఒకటి రెండు కేంద్రాలే ప్రారంభమయ్యాయని మాజీ ఎమ్మెల్యే అనడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని విమర్శించారు. రాజేందర్ రెడ్డి ఏసీ రూముల్లో కూర్చొని ఆరోపణలు చేయడం కాదు ఒకసారి క్షేత్రస్థాయిలోకి వచ్చి చూడండి అని సలహా ఇచ్చా రు. జిల్లావ్యాప్తంగా ఐకేపీ , మెప్మా , ఎఫ్ పీఓ ద్వారా 160 కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. నారాయణపేట నియోజకవర్గంలో 75 వరి కొనుగోలు కేంద్రలలో వడ్లు కొనుగోలు ప్రారంభం అయిందన్నారు. కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం.పర్ణిక రెడ్డి, అందుబా టులో లేకున్నా ఎప్పటిక పుడు ఫోన్ ద్వారా,జిల్లా కలెక్టర్, సివిల్ సప్లై అధికారులు, మాజీ డిసీసీ అధ్యక్షుడు కుంభం. శివకుమార్ రెడ్డి లు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని అన్నారు.గత బిఆర్ ఎస్ పాలనలో రైతులు గన్నీ బ్యాగుల కోసం,లారీల కోసం రోడ్లపై పడిగాపులు కాసిన రోజులను మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మర్చిపోయారా అని ఆయన ప్రశ్నించారు. ఇకనైనా మాజీ ఎమ్మెల్యే తన తీరు మార్చుకుని, అభివృద్ధికి సహకరించాలని, అనవసరపు ఆందోళనలు సృష్టించి రైతులను భయ భ్రాంతులకు గురిచేయవద్దని రైతులే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ సమావే శంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ. శరణప్ప, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి.సలీం, జిల్లా నాయకులు పళ్ళ అనిల్,తది తరులు పాల్గొన్నారు.

# గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి..!

**కరీంనగర్ ఏప్రిల్ 27,మన సాక్షి:**



గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని, గోవధను నిర్మూలించాలని తిమ్మాపూర్ మండల గో సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్ బాధ్యులు పుల్లూరి రామారావు, చింతం శ్రీనివాస్ కోరారు. గో సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్ పిలుపు మేరకు సోమవారం తిమ్మాపూర్ మండల శాఖ తరపున గో ఆరాధన ఉద్యమ విజ్ఞాపన పత్రాన్ని ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవును ఆరాధించడం, రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గో రక్షణ గో ఆరాధన,ప్రచార ఉద్యమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కార్యకర్తలు ఓదెలు యాదవ్, రామిడి మహేందర్ రెడ్డి, గొట్టిముక్కల తిరుపతిరెడ్డి, గడ్డం అరున్, బుర్ర శ్రీనివాస గౌడ్, మహేష్, చింతల సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సంకల్పం ఉంటే సాధించనిదంటూ ఏదీ లేదు..!

**జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక**

**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 27 మనసాక్షి :-**



సంకల్పం ఉంటే సాధించనిదంటూ ఏదీ లేదని జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మిషన్ వాత్సల్య (పథకం) కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న చిన్న కుటుంబాల నుంచి వచ్చిన వాళ్ళు దేశంలో అత్యున్నత పదవులు పొందారని, విద్యార్థులు వారిని స్పూర్తిగా తీసుకోవాలన్నారు. కష్టపడి చదివితే మీరు కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతారని చెప్పారు. సంకల్పం తీసుకున్నాక ఏ రోజు ఏం చేయాలనే ఆలోచనలతో ముందుకు వెళ్ళాలని సూచించారు. చదువును అశ్రద్ధ చేయవద్దని తెలిపారు. బాల సదనం, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ విద్యార్థులతో మాట్లాడి భవిష్యత్తులో ఎవరెవరు ఏం అవుతారని అడిగి తెలుసుకున్నారు. చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ లో ఉంటూ 18 సంవత్సరాలు పూర్తయిన తర్వాత యువతకు మద్దతు గా ఆఫ్టర్ కేర్ పునరావాసం లో ముఖ్యమైన సహాయక రంగాలైన చదువు కొనసాగించడానికి సహాయం, నైపుణ్యాల అభివృద్ధి శిక్షణ, ఉద్యోగం పొందేందుకు సహాయం, తాత్కాలిక నివాసం, మానసిక కౌన్సిలింగ్, మార్గదర్శకత్వంతో పాటు యువత స్వతంత్రంగా జీవించేందుకు సహాయం చేయు అంశాల గురించి జిల్లా కలెక్టర్ క్లుప్తంగా వివరించారు.

అనంతరం అనాథ పిల్లలకు డీ సీ పీ యూ స్టాఫ్ సహాయంతో తీసుకువచ్చిన జనన ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ , కుల ధృవీకరణ, బ్యాంకు ఖాతా పత్రాలను,చిల్డ్రన్ హోమ్ పిల్లలకు హెల్త్ ఇన్సూరెన్స్ (అభ ) కార్డ్స్ ని కలెక్టర్ ప్రియాంక పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్/ డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, జిల్లా అధికారులు, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి కరిష్మా, చైల్డ్ వెల్ఫేర్ అధికారి నర్సిములు, డీ సీ పీ యూ, చైల్డ్ హెల్ప్ లైన్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లల దత్తతపై విస్తృత అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ ఏప్రిల్ 27,మన సాక్షి :**



శిశువులు, చిన్నారుల దత్తత విషయంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పిల్లల భద్రత, రక్షణ - సే నో టు డ్రగ్ అనే అంశంపై నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా దత్తత అవగాహన హెల్ప్ డెస్క్ ను కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల భద్రత సంక్షేమం కోసం చట్టబద్ధమైన దత్తత తప్పనిసరి అని తెలిపారు. ఈ సహాయ కేంద్రం ద్వారా శిశు గృహ, బాలసదనం నుండి దత్తత ఎలా తీసుకోవాలో ప్రజలకు వివరిస్తామని జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి తెలిపారు. రక్తసంబంధీకులనుండి దత్తత తీసుకున్నప్పటికీ అది చట్టబద్ధంగా ఉండాలని అన్నారు. ఏ విధమైన దత్తత ఎలా తీసుకోవాలో తెలియజేస్తూ పూర్తి సహకారం అందించేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 108 దత్తతలు విజయవంతంగా పూర్తయ్యాయని, వాటిలో 6 అంతర్జాతీయ దత్తతలు ఉన్నాయని అన్నారు. దత్తతకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం ప్రజలు 1098 (చైల్డ్‌లైన్) లేదా 9490881098 నంబర్లను సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి పర్వీన్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, డిపిఓ జగదీశ్వర్, సిడబ్ల్యుసి సభ్యులు పాల్గొన్నారు.

# జనగణనలో స్వీయ నమోదును ప్రోత్సహించాలి

**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 27, మన సాక్షి :**



నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించిన సిహెచ్ ప్రియాంక ను సోమవారం పి ఆర్ టి యు టి ఎస్ నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను, నోటు పుస్తకాలను అందజేసి,సన్మానుంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ వివరాలను అడగడంతో పాటు, ప్రస్తుతము నిర్వహి స్తున్న జనగణనలో ఇండ్ల గుర్తింపును ఉపాధ్యాయులు స్వీయ నమోదును చేసుకో వడంతోపాటు వారు నివసిస్తున్న ప్రాంతాలలో వారికి తెలిసిన అందరినీ స్వీయ నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. స్వీయ నమోదు పెరుగుదలకు పిఆర్టియు సంఘం ఆధ్వర్యంలో తప్పకుండా సహకరిస్తామని జిల్లా బాధ్యులు కలెక్టర్ కు తెలియజేశారు. అదే విధంగా జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేద్దామని తాను అందరికీ అందు బాటులో ఉంటానని అన్నా రు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు వరలక్ష్మి సంతోష్ కుమార్, శశిరేఖ బాలాజీ,జిల్లా అధ్యక్షుడు యాద్గిర్ జనార్దన్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎం. రఘువీర్, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, రాష్ట్ర బాధ్యులు కే శ్రీనివాస్,జిల్లా బాధ్యులు విశ్వనాథ్, అరవింద్,బాలాజీ, పి అర్ టి యు సభ్యులు వెంకటేశ్వర్లు, రైజావేగం, వేద వతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# దళితరత్న అవార్డు గ్రహీతగా రవీందర్‌కు ఘన సత్కారం



**మేడ్చల్ మల్కాజిగిరి ఏప్రిల్ 27, మన సాక్షి:**

దళితరత్న అవార్డు గ్రహీతగా రవీందర్‌కు ఘన సత్కారం. దళిత సమాజ అభ్యున్నతికి చేసిన సేవలకు గుర్తింపుగా రవీందర్ కి దళితరత్న అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రవీందర్‌కు అవార్డు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత సమాజ అభివృద్ధికి రవీందర్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు.సమాజంలో వెనుకబడిన వర్గాల విద్య, ఉపాధి, సామాజిక చైతన్యానికి ఆయన చేస్తున్న కృషి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అలాగే యువత సామాజిక సేవలో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.అవార్డు అందుకున్న రవీందర్ ఈ గౌరవాన్ని తనపై ఉంచిన విశ్వాసంగా భావిస్తూ,భవిష్యత్తులో కూడా దళితుల అభ్యున్నతికి మరింతగా సేవలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొని రవీందర్‌ను అభినందించారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**మందమర్రి,ఏప్రిల్ 27,మన సాక్షి:**




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా స్థానిక ఐ.టి.ఐ కళాశాలలో "బాలల భద్రత – మాదకద్రవ్యాల నిర్మూలన" అంశంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ .పర్స రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.?ఈ సందర్భంగా సీ.ఐ మాట్లాడుతూ, నేటి యువత దేశ భవిష్యత్తు అని, అటువంటి వారు మాదకద్రవ్యాల వంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించడమే కాకుండా, చట్టపరమైన చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, వేధింపులు లేదా అసాంఘిక కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మాదకద్రవ్యాల రవాణా, వినియోగం వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య సమస్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై నరేష్,కాసిపేట ఎస్సై ఆంజనేయులు లతో పాటు కళాశాల అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఉపయోగిస్తే కఠిన చర్యలు

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 27, మన సాక్షి :**



అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని నారాయణపేట ఎస్సై వెంక టేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాలమేరకు జిల్లా కేంద్రంలో ద్విచక్ర వాహనా లకు అధిక శబ్దం వచ్చే మోడి ఫైడ్ సైలె న్సర్లు నడుపుతున్న ద్విచక్ర వాహన దారులకు అవగాహన కల్పించారు. అధిక శబ్దం వచ్చే మోడి ఫైడ్ సైలె న్సర్లు ఉపయోగిస్తే చట్ట ప్రకా రం కఠిన చర్యలు తీసు కుంటామని టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య హెచ్చరించారు. అధిక శబ్దం వచ్చే సైలెన్సర్స్ ఉపయోగిం చిన సైలెన్సర్ తీసివేయించి,వాహనాదారులకు జరిమా నా విధిస్తూ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహ నాలకు అనుమతి లేని మార్పులు చేసి అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు అమర్చడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందు లు కలుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలలు, ఆసుపత్రులు, నివాస ప్రాంతాల్లో ఇటువంటి శబ్ద కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. మోడిఫైడ్ సైలెన్సర్లు ఉప యోగించే వాహనాలపై కేసులు నమోదు జరిమానాలు విధించడం అవసరమైతే వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. ఎవరైనా ఉల్లంఘనలు చేస్తే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని తెలిపారు.

# గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి

**ఆర్మూర్,ఏప్రిల్ 27,మన సాక్షి:**



దేశవ్యాప్తంగా 'గో సమ్మాన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా సోమవారం పలువురు గో రక్షకులు, హిందూ ధర్మ పరిరక్షకులు స్థానిక మండలం ఆలూర్ లో ఎం.ఆర్.ఓ, ఆర్ ఐ కు వినతిపత్రం అందజేశారు. సనాతన ధర్మానికి ప్రతీక అయిన గోమాతను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. గోవును తక్షణమే భారత 'జాతీయ జంతువు'గా ప్రకటించాలని, గోవులను హింసించే వారిపై మరియు గో మాంసం భక్షించే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టాల్లో మార్పులు తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.ఈ అంశంపై కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ప్రత్యేక గెజిట్ విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ.. "గో సంరక్షణ కోసం దేశవ్యాప్తంగా ఒక విప్లవం మొదలైంది. ఇందులో భాగంగానే నేడు ప్రధానమంత్రి, రాష్ట్రపతి, ముఖ్యమంత్రి మరియు గవర్నర్ కార్యాలయాలకు మా వినతిని చేరవేయాలని ఎం.ఆర్.ఓ ను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు,హిందూ బంధువులు మరియు గో ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం

**శంకర్‌పల్లి,ఏప్రిల్ 27,మన సాక్షి:**



తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక గులాబీ జెండా అని, అలుపెరుగని పోరాటంతో రాష్ట్రాన్ని తెచ్చిన జెండా అభివృద్ధిలో తెలంగాణను అగ్ర గ్రామీణ నిలిచిన జెండా బిఆర్ఎస్ అని పార్టీ రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం చైతన్యపురి డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ జెండాను శివ ప్రకాష్ ఆవిష్కరించి కుటుంబ సభ్యులకు, ప్రజలకు భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ తోట మహేష్ యాదవ్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, మహిళా డివిజన్ ప్రెసిడెంట్ నాగలక్ష్మి, సీనియర్ నాయకులు నర్సిరెడ్డి, అజయ్, రవి యాదవ్, సుధాకర్ రావు, కడియం మోహన్ రాజ్, రామకృష్ణ, చిన్న, జలంధర్, పులి కిరణ్, ప్రశాంత్, రాకేష్, కళ్యాణ్, ఆసిఫ్, వల్లీ, టోనీ, ప్రవీణ్, పవన్, చింటు, అఖిల్, గణేష్, శ్రీధర్, నాగరాజు, మహేష్, ఉద్యమకారులు, మహిళా నాయకులు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే,జిల్లా గ్రంథాలయం చైర్మన్ లకు సన్మానం

**శివంపేట,ఏప్రిల్ 27,మన సాక్షి:**



మెదక్ జిల్లా మండల కేంద్రమైన శివంపేటకు మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు. జిల్లా గ్రంథాలయం చైర్మన్ సుహాసిన్ రెడ్డి. వచ్చిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి ఘన స్వాగతం పలికిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కందికొండ అశోక్ కొడకంచి శివ ప్రసాద్ గౌడ్ గణేష్ గౌడ్. రాధాకృష్ణ గౌడ్. ఘనంగా వారిని సన్మానించి ఘన స్వాగతం పలికారు ముందుగా చిట్కులం మహిపాల్ రెడ్డిని కూడా ఘనంగా సన్మానించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కందికొండ అశోక్ ధనావత్ గేమ్ సింగ్. కొడకంచి శివప్రసాద్ గౌడ్. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 27, మన సాక్షి :**



బి ఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం సోమవారం జిల్లా కేంద్రనికి సమీపంలో ఉన్న సింగారం మలుపు దారి దగ్గర లో గల జిల్లా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు విజయ్ సాగర్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంచే సంబరాలు జరుపుకున్నారు. పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం శ్రమించిన నాయకులను కార్యకర్తలను పార్టీ ఎప్పటికీ గుర్తిస్తుందని తెలిపారు. బి ఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు యూరియా ఇబ్బందులు, త్రాగునీరు, సాగునీరు, కరెంటు కోతలు లేకుండా చూశారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. రాబోయేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమేనని ప్రతి కార్యకర్త పార్టీ కొరకు కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించిన నాయకులను జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజేందర్ రెడ్డి గుర్తించి తగిన ప్రాధాన్యం ఇస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేపూరి రాములు, ఏడవ వార్డు కౌన్సిలర్ భరత్, పట్టణ కార్యదర్శి చెన్నారెడ్డి, రాములు, సుతారి రామ్ రెడ్డి, రఘు, బోయ లక్ష్మణ్, హనుమంతు, దేవరాజ్, వాయిద్ ఆరిఫ్ గట్టు రఘు, వెంకటప్ప, యాదగిరి శరత్ కుమార్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 27, మన సాక్షి :**



నారాయణ పేట మండలం అప్పక్ పల్లి గ్రామ సమీపంలో గల ప్రభుత్వ జిల్లా అసుప్రతి,మెడికల్ కళాశాలను సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి రిసెప్షన్ వద్దకు వెళ్లి రోజుకు ఎంత మంది ఔట్ పేషంట్స్ వస్తారని అడిగి తెలుసుకున్నారు. రెండో అంతస్తులో పలు వార్డులను పరిశీలించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులు, వారి బంధువులతో మాట్లాడి ఆస్పత్రి లో అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. రోగుల బంధువులు కొందరు ఆస్పత్రిలో తాగునీటి సమస్య ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఆస్పత్రికి ఆర్వో ప్లాంట్ లేదా అని ఆర్ ఎం వో శ్రీనివాసులును ప్రశ్నించారు. ఇంతకు ముందు ఒక బోరు వేస్తే నీళ్ళు పడలేదని, ప్లాంటు కూడా లేదని ఆయన కలెక్టర్ కు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆస్పత్రి సమావేశ మందిరంలో అర్ ఎం వో లు, అన్ని విభాగాల హెచ్. ఓ డీ లు, వైద్యులతో సమీక్ష జరిపారు. ఆస్పత్రి క్యాడర్ స్ట్రెంత్, అన్ని విభాగాలలో రోజుకు ఎంత మంది అవుట్ పేషెంట్స్ వస్తారని, అవసరమైన వైద్య పరికరాలు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, టీబీ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారా లేదా అని ప్రశ్నించగా అన్ని రకాల పరీక్షలు చేస్తున్నామని ఆయా విభాగాల హెచ్. వో.డీ.లు జవాబిచ్చారు. డయాలసిస్ సేవల గురించి కలెక్టర్ ఆరా తీయగా పాత చిల్డ్రన్ అసత్రిలో డయాలసిస్ సెంటర్ కొనసాగుతోందని అర్ ఎం వో తెలిపారు. మెడికల్ కళాశాల లో

ఎంత మంది విద్యార్థులు ఉన్నారని కలెక్టర్ ప్రశ్నించగా మొదటి, రెండో సంవత్సరం కలిపి మొత్తం వంద మంది విద్యార్థులు ఉన్నారని, నర్సింగ్ కళాశాల కూడా కొనసాగుతోందని అర్.ఎం.వో శ్రీనివాస్ వివరించారు. ఆస్పత్రి నిర్వహణ, ఇతర వసతి సదుపాయాలు, సమస్యలపై కలెక్టర్ చర్చించారు.

# కొత్త చట్టాలతో డీలర్లను బాధ్యులను చేయడం శోచనీయ

**నర్సింహులపేట,ఏప్రిల్ 27, మన సాక్షి:**



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టాల యందు డీలర్లను బాధ్యులను చేయడం శోచనీయమని నర్సింహులపేట మండల ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ మండల అధ్యక్షుడు మంచినీళ్ల రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను తహసిల్దార్ రమేష్ బాబు,ఏవో వినయ్ కుమార్ లకు ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ మండల కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ యూరియా లారీకి రాయి లేకుండా అమలు చేయాలని,ఇన్ స్టలేషన్ వల్ల డీలర్లకు భారీ ఆర్థిక భారం పడుతుందన్నారు.లింక్ ప్రొడక్ట్స్ బలవంతంగా పూర్తిగా నిలిపివేయాలని కోరారు.బీటీ కాటన్ వేయడం ద్వారా నేల సమతుల్యత దెబ్బతింటుందని వెంటనే బీటీ కాటన్ ను నిలుపుదల చేయాలని కోరారు. డీలర్ల సమస్యలను బలవంతంగా భావించకుండా డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యాకయ్య,డీలర్లు నర్సింహరెడ్డి, భరత్ రెడ్డి, రమేష్,సుమన్,సురేష్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీయోగానంద శ్రీలక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు



**నర్సింహులపేట, ఏప్రిల్ 27, మన సాక్షి:**

శ్రీయోగానంద లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 29 నుండి 4 వరకు జరుగునున్నాయి.స్వామి వారు గ్రామంలో ఉన్నటువంటి దేవాలయం నుండి తిరువిధులలో మేళాతాళలతో ఊరేగింపుగా కపిలగిరి పైకి చేరుకోవడం జరిగింది.ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 29న తొలక్కం ప్రారంభమౌతుంది.30వ నుండి పరమపదోత్సవం,రాత్రి 8 గంటలకి బ్రహ్మోత్సవం ప్రారంభం, మే1వ తేదీన రాత్రి 8 గంటలకు స్వామివారి కల్యాణం, మే3వ తేదీన సాయంత్రం 4 గంటలకు స్వామివారి పారువేట,బండ్లు తిరుగుట, మే4 న చక్ర స్థానాలు, ఏకాంత సేవ వంటి కార్యక్రమాలు జరుగుతాయని శ్రీయోగానందలక్ష్మీ నరసింహస్వామి సేవాసమితి సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కుమారాచార్యులు,సేవాసమితి సభ్యులు ఎరనాగి కిషోర్,బండి రమేష్,ప్రేమ్ కుమార్, శేషు కుమార్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



**నర్సింహులపేట,ఏప్రిల్ 27, మన సాక్షి:**

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు నెలకుర్తి సత్తిరెడ్డి,మధుసూదన్ రెడ్డి,బండ బిక్షం రెడ్డి,మాజీ మండల యూత్ అధ్యక్షుడు బండి రమేష్,వంతడ పల సర్పంచ్ బాలు నాయక్,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊర్కొండపేట అంబేద్కర్ యువజన సంఘం ఏకగ్రీవం



**ఊర్కొండ, ఏప్రిల్ 28,మన సాక్షి:**

ఊర్కొండపేట కమిటీ తీర్మానం అంబేద్కర్ యువజన సంఘం సభ్యులందరూ సమావేశమై, సంఘ అభివృద్ధి మరియు సమాజ సేవ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా కొనసాగించేందుకు చర్చించి, ఇంతకుముందు పనిచేసిన పాత కమిటీనే కొనసాగించవలసిందిగా ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుని ఈ తీర్మానం చేశారు.సంఘ ఐక్యతను కాపాడుతూ, యువజన శక్తిని సమాజ అభివృద్ధికి వినియోగించేందుకు ఈ కమిటీ కృషి చేయాలని నిర్ణయించబడింది.కమిటీ సభ్యుల అధ్యక్షులు ఎం. యాదయ్య, ఉపాధ్యక్షులు ఎం. అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శులు పోలే యాదయ్య, ఎం. సైదన్న,కార్యదర్శులు ఎం.కృష్ణయ్య, జంగిటి జంగయ్య. ట్రెజరర్లు,పి.కృష్ణ, ఎం.రమేష్.సలహాదారుడు ఎం. మౌలాలి ఇతరులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్వర్ణ గ్రామ కార్యాలయంలో రీసర్వే గ్రామసభ అవగాహన ర్యాలీ

**రామసముద్రం, ఏప్రిల్ 27,మన సాక్షి:**




అన్నమయ్య జిల్లా రైతుల భూములు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రీసర్వే చేసి పట్టాదారు పుస్తకాలు ఇవ్వడంద్వారా సమస్యలు పూర్తిగా తొలిగిపోతాయని తాహిసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామపంచాయతీ స్వర్ణ గ్రామ కార్యాలయంలో రీసర్వే పై అవగాహన సదస్సు, గ్రామంలో ర్యాలీనిర్వహించారు. ఈ సందర్బంగా తాహిసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ రైతులు రీ సర్వే సిబ్బందికి సహకరించి తమ భూములను సర్వే చేయించుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో తాహిసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్,ఆర్ ఐ వసీమ్, డి టి భువనేశ్వరి,మండల సర్వేయర్ నరేంద్ర, వి ఆర్ ఓ లు జగదీశ్, రెహ్మాన్, హరీష్ పంచాయతీ సెక్రటరీ రెడ్డెమ్మ , డిజిటల్ అసిస్టెంట్ రెడ్డిశేఖర్,శ్వాత టి డి పి నాయకులు రైస్ మిల్ వెంకటరమణా రెడ్డి,టిడిపి నాయకులు మాలమహా నాడు అధ్యక్షులు కృష్ణప్ప,వి ఆర్ ఏ హరినాథ్, రైతులు పాల్గొన్నారు.

# శ్రీ చంద్రశేఖర స్వామివారికి ప్రత్యేక పూజలు



**రామసముద్రం,ఏప్రిల్ 27,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా మండల కేంద్రంలోని దిగువ పేటలో వెలిసిన శ్రీ పార్వతి సమేత శ్రీ చంద్రశేఖర స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు బాలాస్వామి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం ఆలయశుద్ధి చేసి శ్రీ పార్వతి సమేత చంద్రశేఖర స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు, అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారిని దర్శించు కున్న భక్తులకు తీర్థప్రసాధాలు అందజేశారు.స్వామి వారి దర్శనం కోసం విచ్చేసిన భక్తులకు చింతలవీధికి చెందిన నాగవేణమ్మ కుటుంబ సభ్యులు అన్న దానం వితరణ చేశారు.స్వామివారిని దర్శించుకున్న రామచంద్రారెడ్డి దంపతులు, సాయి,బండ్ల దేవకృష్ణ, కార్తిక్, చరణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్య వెనుక అసలు నిజాలు

- వ్యవసాయ, రైతు సంక్షేమ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి



**కంగ్టి, ఏప్రిల్ 27,మన సాక్షి :**

కంగ్టి మండల గాజుల పాడ్ గ్రామంలో ఈ నెల 20న భూమి వివాదంతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన పై ప్రభుత్వం విచారణ కమిషను ఏర్పాటు చేసింది. తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి స్వయంగా గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు. కమిషన్ సభ్యులుగా కేవీఎన్ రెడ్డి, భూమి సునీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మరణించిన రైతు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి వద్ద నుంచి ఘటనకు సంబంధించిన వివరాలు సేకరించారు. విచారణలో భాగంగా అప్పటి సాక్షులుగా ఉన్న వారిని కూడా విచారించారు.ఈ అంశాలు కేసులో అనుమానాలను మరింత బలపరుస్తున్నాయి. రైతు మాధవరావు పాటిల్ (61)కు చెందిన భూమి అక్రమంగా ఇతరుల పేర్ల పై రిజిస్ట్రేషన్ కావడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పాస్ బుక్ రాకపోవడం, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగినా న్యాయం జరగకపోవడం వల్లే ఈ ఘటన జరిగినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి సబ్ కలెక్టర్ ఉమ హారతి, అదనపు ఎస్పీ చైతన్య, తహసీల్దార్ గంగా భవానీ, సీఐ వెంకట్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మగ్నీ, ఎస్ఐ దుర్గ రెడ్డి ఉన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 27,మన సాక్షి:**

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి డివిజన్‌లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ అయిన కొమిరిశెట్టి సాయిబాబా బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ ఎత్తిన జెండాను దించకుండా పట్టుదల, నిబద్ధతతో ముందుకు సాగి ఎన్నో కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొని లక్ష్యాన్ని సాధించిన ఉద్యమ వీరుడు కేసీఆర్ దశాబ్దాల పాటు సాగిన స్వరాష్ట్ర పోరాటాన్ని విజయవంతం చేసి తెలంగాణ అస్థిత్వాన్ని ప్రపంచానికి చాటిన పార్టీ భారత రాష్ట్ర సమితి అనిఅన్నారు. సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాగం జంగయ్య యాదవ్,రాగం హరిశంకర్ యాదవ్, దారుగుపల్లి నరేష్, అంజమ్మ, రమేష్ గౌడ్, నారాయణ, రాజు ముదిరాజ్, శామ్లెట్ శ్రీనివాస్, పరమేష్, అశోక్ యాదవ్, అనిల్ సింగ్, మధు, ఖాదర్ ఖాన్, మక్బూల్, వెంకట్ రెడ్డి, సురేష్, తహర్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ పంట సాగుల పై దృష్టి సారించాలి

**చింతపల్లి,ఏప్రిల్ 27,మన సాక్షి:**



రైతులు రసాయనిక ఎరువుల పంట సాగుకు స్వస్తి పలికి సేంద్రియ ఎరువుల పంట సాగుపై దృష్టి సారించాలని కంప సాగర్ వ్యవసాయ పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ లింగయ్య పేర్కొన్నారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్, హైదరాబాద్ నుండి విచ్చేసిన శాస్త్రవేత్తలతో రైతుల అవగాహన కోసం రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన కంపాసాగర్, వారు ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం పై రైతులకు అవగాహన వివిధ అంశాల గురించి వివరించారు.అదే విధంగా ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న రకాలను సాగు చేసుకోవాలని సూచించారు. అనంతరం డా. ఆర్.సుశీల , ప్రధాన శాస్త్రవేత్త, మొక్కజొన్న పరిశోధనా స్థానం, రాజేంద్ర నగర్, తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించుకోవడం గురించి, భూసారాన్ని ఎలా కాపాడుకోవాలి అనే విషయాలపై అవసరం మేరకే రసాయనాలు వినియోగించడం పై మరియు పంట మార్పిడి.పాటించి, సుస్థిర ఆదాయాన్ని పొందడం పై అవగాహన కల్పించారు. అదేవిధంగా డా. బి.లక్ష్మీ ప్రసన్న, శాస్త్రవేత్త, వరి పరిశోధనా విభాగం, రాజేంద్ర నగర్, మార్కెట్లో గిరాకీ ఉన్న రకాల వివరాలను రైతులకు తెలియచేయడంతో పాటు, సాగు నీటిని ఆదా చేసి భావితరాలకు అందించడం పై సేంద్రీయ పద్ధతులను పాటించి ఆరోగ్యకరమైన ఆహార పంటలను ఎలా పండించాలనే విషయాలపై క్షుణంగా రైతులకు వివరించారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసారం శ్వేత శ్రీనివాస్ ,దేవరకొండ ఏడిఏ శ్రీలక్ష్మి,చింతపల్లి మండల వ్యవసాయాధికారి ని బి.శ్రావణ కుమారి, విస్తరణ అధికారులు ఏ ఈ ఓ లు మౌనిక, శ్రీలత, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# చెరువులో నల్లమట్టి తరలింపులకు అనుమతులు ఇవ్వద్దు..!

ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి

**చింతపల్లి,ఏప్రిల్ 27,మన సాక్షి:**



చింతపల్లి మండల కేంద్రంలో పెద్ద చెరువు నుండి నల్లమట్టిని ఇటుక బట్టీలకు తరలించేందుకు కొంతమంది వ్యాపారస్తులు నల్లమట్టి అనుమతుల కొరకు దరఖాస్తులు చేసుకున్నారు.వెంటనే అధికారులు స్పందించి ఇట్టి అనుమతులు నిలిపివేయాలని కోరుతూ సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో చింతపల్లి గ్రామ ప్రజలు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా చింతపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నటువ గిరిధర్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ చింతపల్లి గ్రామం నుండి పెద్ద చెరువు సర్వే నెంబర్ 508 నుండి నల్ల మట్టిని తరలింపుకు అనుమతులు ఇవ్వొద్దని అధికారులను కోరారు.చెరువులోని మట్టి తరలింపుతో గ్రామంలో ఉన్న రోడ్లు ధ్వంసం కావడంతో పాటు చుట్టుపక్కల రైతులు మట్టి తరలింపు కారణంగా ఏర్పడే పెద్ద పెద్ద గుంతల తో ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తపరిచారు. డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా ప్రభుత్వం ఒక టీఎంసీ నీటి సామర్థ్యం గల రిజర్వాయర్ నిర్మించేందుకు గతంలో ప్రభుత్వం సర్వే నిర్వహించి గ్రామంలోని కొంతమంది రైతులకు పరిహారం చెల్లించింది. అధికార పార్టీ నాయకుల అండదండలతో అనుమతులు పొందేందుకు కొంతమంది కాంట్రాక్టర్లు ప్రజాప్రతినిధుల సహాయంతో అడ్డదారిలో అనుమతి పొందాలని చూస్తున్నారని కలెక్టర్ కు విన్నవించారు.కాబట్టి వెంటనే ఇట్టి అనుమతులను రద్దు చేయాలని జిల్లా అధికారులను కోరారు

. వినతి పత్రం అందించిన వారిలో ఎల్లంకి అశోక్,కే.కొండల్, మాసని పెద్దయ్య, నల్లవెల్లి సంజీవ,నల్ల శంకర్,ఆవుల సుధాకర్,ఆకుల వెంకటయ్య, మల్లయ్య రాములు. తదితరులు ఉన్నారు..

# విజయవంతంగా ముగిసిన ఉపాధ్యాయుల ఫిన్లాండ్ విద్యా పర్యటన

**మన సాక్షి, మిర్యాలగూడ :**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా సారథ్యంలో చేపట్టిన టీచర్స్ ఎక్స్ పోసర్స్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్ చేంజ్ ప్రోగ్రామ్ టూ ఫిన్లాండ్ పర్యటన విజయవంతంగా ముగిసింది. తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు ప్రపంచంతో పోటీపడాలని, అందుకుగాను ప్రపంచంలో అత్యుత్తమమైన ఫిన్లాండ్ దేశ విద్యా విధానాన్ని అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించగా 40మందితో కూడిన బృందం ఈ నెల ఏప్రిల్ 18 నుండి 26వరకు పర్యటించింది. వీరిలో 28 ఉపాధ్యాయులు కాగా మిగిలిన 12 మంది లో వివిధ హోదాలు గల అధికారులు, సాంకేతిక, వృత్తి విద్యా నిపుణులు ఉన్నారు. ఈ బృందంలో నల్లగొండ జిల్లాకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. పెద్దవూర మండలం ప్రాథమిక పాఠశాల ఏనెమీదిగూడెంకు చెందిన ఉపాధ్యాయుడు తూడి వెంకట్ రెడ్డి , మరొకరు గుర్రంపోడు మండలం ఆదర్శ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు విథాని శీతల్ ఉన్నారు. ఫిన్లాండ్ కు చెందిన హెల్సింకి యూనివర్సిటీ మరియు టర్కు యూనివర్సిటీల సంయుక్త సహకారంతో ఈ బృందం ఫిన్లాండ్ దేశ విద్యా పద్ధతులు, బోధన శాస్త్రం, పాఠ్య ప్రణాళిక, మూల్యాంకనం మరియు ఐసిటి అనుసంధానం వంటి అంశాలను పరిశీలించడానికి అక్కడి పాఠశాలలను మరియు ఉపాధ్యాయ శిక్షణ సంస్థలను స్వయంగా సందర్శించారు. ఫిన్లాండ్ దేశంలో 98%ప్రభుత్వ పాఠశాలలు ఉండగా కేవలం 2% మాత్రమే ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. ఒకటవ తరగతి నుంచి ఉన్నత విద్య వరకు ఉచితంగా అందిస్తారు. ప్రతి 45 నిమిషాల బోధన తర్వాత 15 నిమిషాల విరామం ఉంటుంది. ఈ బృంద సభ్యులు పర్యటనలో తాము పరిశీలించిన అంశాలను క్రోడీకరించి అధికారులతో కలిసి తయారుచేసిన నివేదకను త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి అందచేస్తారు. ఫిన్లాండ్ టర్కు యూనివర్సిటీ నుంచి ఉపాధ్యాయుడు వెంకట్ రెడ్డి సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు
తూడి.వెంకటరెడ్డి మాట్లాడుతూ
ఫిన్లాండ్ విద్యా వ్యవస్థలో విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, కళలు మరియు నైతిక విలువలకు సమాన ప్రాధాన్యత ఇస్తారు. విద్యార్థికి ఎటువంటి ఒత్తిడి ఉండదు. హోమ్ వర్క్ కూడా తక్కువే. విద్యార్థులు ప్రతిదీ ప్రాక్టికల్స్ ద్వారా నేర్చుకుంటారు. విద్యార్థులు తమ సామర్థ్యాల ఆధారంగానే తగిన కోర్సులను తామే స్వయంగా ఎంచుకుంటారు. ఇతరుల ప్రమేయం ఉండదు అన్నారు. ఉపాధ్యాయురాలు
విథాని శీతల్ మాట్లాడుతూ ఫిన్లాండ్ దేశంలో ఉపాధ్యాయులపై గౌరవం మరియు విశ్వాసం ఎక్కువ. ఉపాధ్యాయులకు బోధనల్లో పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. ఉపాధ్యాయులు తామే స్వయంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించుకొని అమలు పరుస్తారన్నారు.

# బాధ్యతాయుతంగా జనగణన పూర్తి చేయాలి

**గుర్రంపోడు, ఏప్రిల్ 27,మన సాక్షి :**




జనగణన-2027 విధులను సిబ్బంది అందరూ అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించి, గడువులోగా పూర్తి చేయాలని గుర్రంపోడు తహసిల్దార్ ఎన్. కరుణశ్రీ ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో జనగణన సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, జనగణన మొదటి దశలో భాగంగా మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన ప్రక్రియ జరుగుతుందని వివరించారు. ఈ ప్రక్రియలో ప్రజల నుండి సేకరించిన వివరాలను అత్యంత గోప్యంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.అనంతరం హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, సెన్సెస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ డిజిటల్ కిట్లను సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నోముల యాదగిరి, ఎంపీఎస్ఓ సాలయ్య, మాస్టర్ ట్రైనర్లు మహమ్మద్ గౌస్ మొయినుద్దీన్, తోట సోమయ్య, టెక్నికల్ అసిస్టెంట్ శిరీష మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను పరిశీలన



**సూర్యాపేట,ఏప్రిల్ 27,మన సాక్షి:**

ఇల్లు లేని నిజమైన నిరుపేదలకు ఇల్లు ఇవ్వడమే లక్ష్యం అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.చివ్వేంల మండలంలోని మొదింపురం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను అధికారులు, గ్రామ సర్పంచ్ సగరపు సునీత ప్రసాద్, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏఐసీసీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న 09 ఏండ్ల కాలంలో ఇండ్లులేని వారికి ఇంతవరకు ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేదని అన్నారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల పేర్లను ప్రకటించిన పేర్లలో అనర్హులు ఉన్నారని వారిని గుర్తించి కొత్త పేర్లను తీసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు ఎవరికి కూడా డబుల్ బెడ్ రూములు కేటాయించలేదని తెలిపారు. ఇప్పటి వరకు డబుల్ బెడ్ రూములు అసంపూర్తి నిర్మాణం కోసం ఎంత అయితే డబ్బులు ఖర్చు చేశారో, ఇప్పుడు అంతే ఖర్చు కాంగ్రెస్ ప్రభుత్వంలో వెచ్చించి పూర్తి నిర్మాణం చేయవలసిన పరిస్థితి వచ్చిందని అన్నారు.50 పైగా ఉన్న ఈ డబుల్ బెడ్ రూములకు విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ, కట్టిన డబుల్ బెడ్ రూమ్ లకు కిటికీలు, తలుపులు, మంచినీరు అందించేందుకు వాటర్ ట్యాంకు, సీసీ రోడ్లు వేసి, మిగతా పనులు అన్ని చేయవలసి ఉందన్నారు. జిల్లా కలెక్టర్ తో చర్చించి అసంపూర్తిగా ఉన్న విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి నిధులు మంజూరు చేసి డబుల్ బెడ్ రూమ్ లలో మిగిలి ఉన్న పనులు పూర్తి చేయించి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇచ్చేందుకు రూపకల్పన చేశామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, పిసిసి ఎస్సి సెల్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి చింతమళ్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, రాపర్తి భవాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ నాయుడు, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగు నాయక్, పడిదల రవి, నారాయణ ప్రవీణ్ రెడ్డి, కాసాని పాపయ్య గౌడ్, బొల్లెద్దు వినయ్,గ్రామ ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కోడిదెల వెంకన్న, గ్రామ కాంగ్రెస్ నాయకులు చత్రు నాయక్, చీమ వీరయ్య, మస్తాన్, దుర్గయ్య, బోళ్ల రవీందర్ రెడ్డి, కోటయ్య, నాగు నాయక్, సైదా నాయక్, లాడెన్, బొప్పని లలిత్, భాస్కర్, శంకర్ నాయక్, తిరుపతి, భద్రాచలం, వెంకన్న, శ్యామ్ సుందర్, బీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**గుర్రంపోడు, ఏప్రిల్ 27,మన సాక్షి :**



గుర్రంపోడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. నాగార్జున సాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు రామగిరి చంద్రశేఖర రావు, మాజీ ఎంపీపీ సామల బోజ్జయ్య, సర్పంచ్ సల్వాది నగేష్, కమల్ల రాములు, షేక్ సిరాజు, మాజీ సర్పంచ్ బచ్చనబోయిన శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షుడు పోలేపల్లి యాదయ్య, సోషల్ మీడియా అధ్యక్షులు మర్ల రమేష్, చింతరెడ్డి రవీందర్ రెడ్డి,బొమ్ము ఆంజనేయులు, కుందారపు యాదగిరి,జెల్లా లింగయ్య, భూపతి రాజు, దోటి శ్రీను, దోటి శంకర్, ముడుసు గిరి, పెరిక గిరి, మారపాక నగేష్, ఉద్యమకారులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# బిజెపి ఆద్వర్యంలో అన్నదానం

**సూర్యాపేట,ఏప్రిల్ 27,మన సాక్షి:**



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపురాజు రామచందర్ రావు జన్మదిన వేడుకలు సూర్యాపేట పట్టణంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బూర మన్సూర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య,రంగరాజు రంక్మారావు, జుట్టుకొండ సత్యనారాయణ, బొబ్బ భాగ్యరెడ్డి, కవితా రెడ్డి,కర్నాటి కిషన్,జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, వంగవీటి శ్రీనివాస రావు, బీజేపీ జిల్లా నాయకులు పృధ్వి గౌడ్, దాసరి వెంకన్న, రవి వర్మ, రవి నాయక్, బీజేపీ పట్టణ నాయకులు కోడి లింగయ్య, రావుల ఆంజనేయులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల ఉత్పత్తిదారుల సరఫరా పై ఎఫ్ఓఎల్ ఇవ్వాలి

**సూర్యాపేట,ఏప్రిల్ 27,మన సాక్షి:**



ఎరువుల ఉత్పత్తిదారుల సరఫరా పై రవాణా చార్జీల హామీ ని ఇవ్వాలని ది సూర్యాపేట ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్ స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మొరిశెట్టి యోగి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్ అసోసియేషన్ పిలుపుమేరకు సూర్యాపేట పట్టణంలో ఎరువుల డీలర్లు సోమవారం నాడు సంపూర్ణ బందు పాటించి దుకాణాలు మూసివేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎరువుల బస్తాలు దూర ప్రాంతం రైల్వే స్టేషన్ ల నుండి తెచ్చుకోవడం వల్ల ట్రాన్స్ పోర్ట్ చార్జిలు డీలర్లకు భారంగా మారిందని, లింకు ప్రోడక్ట్ లేకుండా ఎరువులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్ పోర్ట్ ఖర్చుల వలన ఎరువులు ఎమ్మార్పీ దరకు అమ్మితే నష్టాలు వస్తున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీకాకుళం రాము, ట్రెజరర్ ఉప్పల రమేష్, సభ్యులు మీలా యుగంధర్, ఉప్పల రవి, ఉప్పల శ్రీనివాస్, మిర్యాల రామ్మూర్తి, ఉప్పల ప్రవీణ్, పబ్బా ప్రకాష్, డీలర్లు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**తుంగతుర్తి,ఏప్రిల్ 27, మన సాక్షి:**

మండల పరిధిలోని బండారామారం గ్రామంలో కెసిఆర్ సారథ్యంలో 2021, ఏప్రిల్ 27న రాష్ట సాధన కోసం ఆవిర్భవించిన తెరాస పార్టీ 26వ సంవత్సరంలో అడుగుతున్న సందర్భంగా పల్లె. పల్లెన పుట్టినరోజు వేడుకలు జరుగుతున్న సందర్భంగా బండరామారంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఆకారపుభాస్కర్. కొల్లూరి మహేందర్. కోటమర్తి సైదులు జటంగి బక్కయ్య.కొల్లూరి లింగయ్య. ఉప్పల సోమయ్య. ఉప్పుల వెంకన్న. లింగంపల్లి వెంకన్న. చల్ల వెంకన్న. గడ్డం సూరయ్య. యమా రవి. చల్ల యాకస్వామి. చల్ల ఉప్పలయ్య. చల్ల రమేష్. చల్ల ఆటో వెంకన్న డీలర్ ఉప్పలయ్య డీలర్ వెంకన్న. భైరోజు రామకృష్ణ. ఎన్టీఆర్. వెంకన్న ఉప్పల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకల జనులకు న్యాయం



**పెన్ పహాడ్,ఏప్రిల్ 27,మన సాక్షి:**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సకల జనులకు న్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రయాణించిందని పెన్ పహాడ్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్ పేర్కొన్నారు. సోమవారం పెన్ పహాడ్ మండల పరిధిలోని బి ఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సింగారెడ్డి పాలెం గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో బి ఆర్ ఎస్ జెండా ఆవిష్కరణ జరిపినారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన దినోత్సవం



**పెన్ పహాడ్,ఏప్రిల్ 27,మన సాక్షి:**

మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 333వ ఆరాధన దినోత్సవం పురస్కరించుకొని ధర్మాపురం బుర్రకథ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు పొడిశెట్టి సైదులు, తాడూరి శ్రీనివాస్,చేరాల భాస్కరాచారి, ఆరూరి ఎలమంచి, చెవు గాని అంజయ్య, సాలం కృష్ణయ్య, ఎడ్ల ప్రేమేందర్, బుడిగం లచ్చయ్య, మంచి కంటి వెంకన్న, సాలం లింగయ్య, ఖమ్మంపాటి యాదగిరి ,గ్రామ సర్పంచ్ దొంగరి దివ్య లింగస్వామి, ఉప సర్పంచ్ నెమ్మది హుస్సేన్,విశ్వబ్రాహ్మణులు చేరాల బ్రహ్మాచారి ,ఈశ్వర చారి, నాగమ్మ, కనకతార, ఈశ్వరమ్మ, వెంకటలక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి



**కేతేపల్లి 27,మన సాక్షి:**

కేతేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కేతెపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం అమలు కావడం వలన వందలాది కుటుంబాలు వ్యవసాయ పనులు లేని కాలంలో వందరోజుల పని ద్వారా ఉపాధి పొందుతున్నారని, ఈ పనికి కావలసిన నిధులను 90 శాతం కేంద్ర ప్రభుత్వమే భరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పైన ఎలాంటి ఆర్థిక భారాన్ని మోప వద్దని అన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను పునరుద్ధరించాలి. 2.వి బి జి రామ్ జి స్కీమును రద్దు చేయాలి 3.ఫోటో క్యాప్చర్ ను రద్దు చేయాలి 4.పని ప్రదేశంలో నీరు నీడ మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలి 5.వారం వారం ప్లేసిప్లు ఇవ్వాలని అన్నారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, మండల కార్యదర్శి , చెవుగొని నాగయ్య, కర్ర బాలయ్య, సుంకర సత్తయ గాద సత్తిరెడ్డి, జనగాం ఎల్లయ్య, పేరికే మల్లయ్య తూముల మన్నెమ్మ, బొజ్జ వెంకటమ్మ,లక్ష్మి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**తుంగతుర్తి,ఏప్రిల్ 27, మన సాక్షి:**



తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో మెయిన్ రోడ్డుపై 25వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకుంటూ తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాట యోధునిగా చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు దూపటి రవీందర్, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్,పట్టణ అధ్యక్షులు మూడెపు సురేందర్,మున్సిపల్ వైస్ చైర్మన్ ఏమోజు గోవిందమ్మ రవీందర్,కౌన్సిలర్లు సంకేపల్లి జ్యోతి నరోత్తమరెడ్డి,కందుకూరి గీతా బాబు, పత్తేపురం త్రిశూల్, కారుపోతుల సోమలక్ష్మి నరేష్, భూక్యా యాకుబ్,రమేష్,పనికెర యాదగిరి,గ్రామశాఖా అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు,సర్పంచులు, మాజీ సర్పంచులు,నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## వైకుంఠదామ రథాన్ని సద్వినియోపరుచుకోవాలి

**చింతపల్లి, ఏప్రిల్ 27,మన సాక్షి:**



చింతపల్లి మండల కేంద్రంలో దాచేపల్లి పద్మ జ్ఞాపకార్థం, దాచేపల్లి యాదయ్య కుటుంబ సభ్యుల దాతల సహకారంతో కొనుగోలు చేసిన గ్రామ పంచాయతీ దహన సంస్కారాల కోసం ఉచితంగా ఏర్పాటు చేసిన వైకుంఠ దామ రథాన్ని సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చింతపల్లి గ్రామంలో దహన సంస్కారాల కోసం వైకుంఠ దామ రథాన్ని కొనుగోలు చేయడం జరిగిందని ఈ రథాన్ని గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాసారం శ్వేతా శ్రీనివాస్, వైకుంఠ దామ రథదాత దాచేపల్లి మధు కుటుంబ సభ్యులు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనం ఆంజనేయులు , మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ అధ్యక్షులు అంగిరేకుల నాగ భూషణం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముచ్చర్ల యాదగిరి చెట్లపల్లి ప్రసాద్ , గోవిందు రవి, ఎండి సిద్ధిక్ బాబా ,,ఎలిమినేటి నరసింహ, మండల ఆర్యవైశ్య సంఘ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మహిళ మృతి..!

**తుంగతుర్తి,ఏప్రిల్ 27, మన సాక్షి:**



తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మల్లెపాక నిర్మల 43 సంవత్సరాలు ఈమె గత కొన్ని రోజుల క్రితం మిరప కూల కోసం కూలికి వెళ్ళగా మరల తిరిగి ఇంటికి వచ్చిన రోజే వడదెబ్బతో సోమవారం తెల్లవారుజామున దాదాపు రెండు గంటల సమయంలో ఆమె మృతి చెందవచ్చు అని వారి కుటుంబ సభ్యులు రోజు మా దగ్గరనే ఉదయం నాలుగున్నర గంటలకు లేచి ఇంటి పని చేసుకునే ఆమె తీరా 5 దాటినప్పటికీ లేవకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఆమె దగ్గరికి వెళ్లి లేపగా ఆమె శ్వాస లేకపోవడం మరణించి ఉండడం తెలుసుకొని హుటాహుటిన హాస్పిటల్ కి తరలించారు కానీ ఆమె కొన్ని గంటల ముందే చనిపోయినట్లుగా డాక్టర్లు తెలిపారు దానితో కుటుంబ సభ్యులు అవాక్కయ్యారు. నిర్మల మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు వారి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం పోలీసులకు తెలియపరిచారు. వారి బంధువులు గ్రామస్తులు వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రాధేయపడుతున్నారు.

## పెట్రోల్, డీజిల్ కొరతను నివారించండి

**సూర్యాపేట,ఏప్రిల్ 27,మన సాక్షి:**




సూర్యాపేట జిల్లా కేంద్రంలో పెట్రోల్, డీజిల్ కొరతను నివారించాలని సూర్యాపేట సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంధన కొరత లేదని పెట్రోల్ డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తెలియచేసినప్పటికీ జిల్లాలో, పట్టణంలో పెట్రోల్ బంకులలో నో స్టాక్ బోర్డులు వెలిశాయని అన్నారు. గత రెండు రోజుల నుంచి డిజిల్ లేకుండా ఉండడంతో సూర్యాపేట ప్రాంతంలో డిజిల్ అందక అన్నదాతల పాలిట శాపంగా మారిందని ట్రాక్టర్ ఇతర వ్యవసాయ యంత్రాలు డీజిల్ అందక నిలిచిపోవడంతో పనులను ఆగిపోయాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు పెండ్ర కృష్ణ, ఏఐవైఎఫ్ పట్టణ గౌరవ అధ్యక్షులు కుక్కడపు శౌరి, అధ్యక్షులు బూర సైదులు, నాయకులు రెడిమల శ్రీను, జెనిగల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం

**గడేపల్లి,ఏప్రిల్ 27,మన సాక్షి:**



గరిడేపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మండలంలో ముఖ్య కూడళ్లలో పార్టీ శ్రేణులు గులాబీ జెండాలను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంక రెడ్డి గరిడేపల్లి గ్రామ అధ్యక్షుడు ప్రధాని సైదులు ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ వేడుకల్లో వివిధ వార్డుల ప్రతినిధులు, మండల గ్రామ ముఖ్య నాయకులు, పేశీడేశీ వెంకట్రాములు గౌడ్, పెండెం ధనయ్య గౌడ్, గట్టి కొప్పుల సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న, పెండెం శోభారాణి, బండ్ల గోపాల్ కానుగు గణేష్,షేక్ మహమ్మద్ అలీ, చిట్యాల లింగయ్య గుడిపూరి లచ్చయ్య, పిట్ట నరసయ్య, మచ్చ నాగరాజు, పిట్ట రవి, షేక్ రాజా మహమ్మద్,మామిడి కాశయ్య ఉల్లేదుల వీరబాబు, మామిడి కాశయ్య, మోదాల అంజయ్య జిట్టబోయిన వీరస్వామి, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ కూలి పనులు

**గరిడేపల్లి,ఏప్రిల్ 27,మన సాక్షి:**



అర్హులైన ప్రతిఒక్కరూ ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని గరిడేపల్లి మండలం గారకుంటతండ గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ అన్నారు. సోమవారం గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎండను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ ఉదయం 06గంటలకు వచ్చి 10గంటల వరకు పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు టెంట్ మరియు మంచి నీరు, మెడికల్ కిట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గౌతమి సుధాకర్, గరిడేపల్లి మాజీ సర్పంచ్ మంగతి సైదానాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**చివ్వెంల,ఏప్రిల్ 27,మన సాక్షి:**

చివ్వెంల మండల పరిధిలోని గుంజలురు గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గులాబీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి సుంకరి హనుమంతరావు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లీ కొండ గోపి,మోర పెద్ద సైదులు, లింగారెడ్డి,ఉపేందర్,మోహిన్, పరుశురాములు,పాండు, జానీ, సునీల్ ,వెంకట్ రెడ్డి, రమేష్, వెంకటేష్,ఉపేందర్ రెడ్డి మోష, మాధర్,మహేష్.వెంకన్న, శ్రీను , ముత్తయ్య, వీరయ్య, సుధాకర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి



**కేతేపల్లి, ఏప్రిల్ 27,మన సాక్షి:**

గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల అన్నారు. కేతేపల్లి మండల కేంద్రంలో 25 లక్షల రూపాయల వ్యయంతో పూర్తి అయిన సీసీ రోడ్ల ను సోమవారం ఆమె ప్రారంభించారు. కేతేపల్లి సర్పంచ్ బీరం జాన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చీకటి గూడెం సర్పంచ్ కోట విజయ, కేతేపల్లి ఉపసర్పంచ్ ఎర్రబోయిన సతీష్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ఆర్థిక సహాయం



**అనంతగిరి,ఏప్రిల్ 27,మన సాక్షి:**

అనంతగిరి మండలం కొత్త గోల్ తండా గ్రామంలో పార్టీలకు అతీతంగా మానవత్వాన్ని చాటుతూ క్రీస్తు శేషులు సర్పంచ్ బాణావత్ వేణు కుటుంబానికి రూ.1 లక్ష 86 వేల ఆర్థిక సహాయం సోమవారం వేణు కుటుంబానికి అందజేశారు. కొన్ని రోజుల క్రితం మరణించిన సర్పంచ్ బాణావత్ వేణు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని నాయకులు మనోధైర్యం కల్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నూతన సర్పంచుల ఫోరం, మాజీ సర్పంచులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



**గరిడేపల్లి,ఏప్రిల్ 27,మన సాక్షి:**

మండలంలో అబ్బిరెడ్డిగూడెం గ్రామం బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడ కేటీఆర్, మాజీమంత్రి జగదీశ్ రెడ్డి నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశాలతో అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చల్ల నాగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండ వెంకటనర్సిరెడ్డి సీనియర్ నాయకులు దేవరం సైదిరెడ్డి దేవరం వెంకటరెడ్డి రెడబోతు కృష్ణారెడ్డి, కుందరు పాపిరెడ్డి,నూకల వెంకటరెడ్డి, ఎడవల్లి వెంకటరెడ్డి, ఎడవల్లి అమృత రెడ్డి, కొనిగంటి రాంరెడ్డి, రెడవోతు శ్రీనివాస్ రెడ్డి, బండ లింగారెడ్డి, నారాయణ సైదిరెడ్డి, బెజ్జం కాసిం, గోపయ్య, రేవూరి వెంకన్న, రేవూరి సత్యం, అమర బోయిన వీరయ్య, వార్డ్ నెంబర్ గోళ్ళ వీరయ్య, సంద్ర వీరయ్య, చల్ల లింగయ్య, అమరబోయిన ఎలమంద, నిమ్మల వీరస్వామి, బెజ్జం శ్రీను, బండ్ల సైదులు, నిమ్మల శ్రీను, రేవూరి నాగరాజు, టేకుమట్ల వెంకన్న, టేకుమట్ల సత్యం, మరియు పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్‌ను విమర్శించే అర్హత లేదు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 27, మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర పౌరసరఫరాలు నీటి పారుదల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని దుర్భాషలాడిన బీఆర్ఎస్ నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డీసీసీ జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలకృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు దేశిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. డిమాండ్ చేశారు.

మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మిర్యాలగూడ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశం లో మాట్లాడారు.

రాష్ట్రంలోని సీనియర్ శాసనసభ్యునిగా.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. మచ్చలేని నాయకుడిగా కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించే నేతగా ఉన్నారు.

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం తపిస్తున్న నాయకుడన్న విషయం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు. విమర్శించే అర్హత ఒంటెద్దు నరసింహారెడ్డికి లేదన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్, జావీద్, ఆవుట శ్రీనివాస్, మనోజ్, చక్రపాణి, బూడిద సైదులు, కాంగ్రెస్ నాయకులు బంటు లక్ష్మీనారాయణ, గొట్టిముక్కల లక్ష్మణ్, షేక్ అబ్దుల్లా, మణికంఠ, ఇంమ్రాన్, సోమగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా పడి యువకుడు మృతి..!

**గరిడేపల్లి,ఏప్రిల్ 27,మన సాక్షి:**



గరిడేపల్లి మండలం పరిధిలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన తెలబాటి సైదులు వయస్సు (32) భార్య ఇద్దరు పిల్లలు వ్యవసాయ కూలీ ఆదివారం ఆటో నెంబర్ (ఏపీ 16టిజి 6169) నెంబర్ గల ఆటోలో గొర్రెపోతులు వేసుకొని జెర్రిపోతుల గూడెం గ్రామం నుండి రాత్రి మటన్ కొట్టుటకు బయలుదేరి సుమారుగా 11 గంటల సమయంలో బయలుదేరి ఖమ్మం పక్కన పండితాపురం వెళుతుండగా మార్గం మధ్యలో రాత్రి సుమారుగా 12 గంటల సమయంలో శాంతినగర్ గ్రామ శివారులో భారత్ పెట్రోల్ బంక్ దగ్గర ఆటో నడిపే వ్యక్తి నెమ్మాది నాగరాజు (బేతావోలు గ్రామం) అతివేగంగా అజాగ్రత్తగా ఆటో నడపడం ద్వారా ఆటో బోల్తా పడి ఆటోలో ఉన్న సైదులుకు తల వెనుక భాగంలో బలమైన గాయం కావటం వలన స్థానిక ప్రజలు 108 సమాచారం ఇయ్యగాకోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం మరో ఇద్దరికి గాయాలు అయినాయి ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉన్నది.

## అలుపెరుగని పోరాట యోధుడు వీసాల గోవిందు..!

**గరిడేపల్లి,ఏప్రిల్ 27,మన సాక్షి:**



వెలిదండ గ్రామంలో సీపీఐ,యం ఎల్,న్యూ డెమోక్రసీ ఆధ్వర్యం లో పార్టీ సీనియర్ నాయకుడు అఖిల భారత రైతు కూలీ సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు వీసాల గోవిందు 14,వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద పార్టీ సీనియర్ నాయకులు మాశెట్టి అంజయ్య, జెండాఆవిష్కరించి నివాళ్లుఅర్పించారు. అనంతరం పార్టీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, కార్యదర్శి మేకల కనకారావు లు మాట్లాడుతూ, కామ్రేడ్ మీసాల గోవిందు కమ్యూనిస్టు పోరాటాలకు కంచుకోటగా విప్లవోద్యమాల పోరు ఊటగా పేరుగాంచిన వెలిదండ గ్రామంలో జన్మించాడని, చదువుకునే వయసులోనే విప్లవ జెండాను అందుకొని ముందుకు సాగాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కామల్ల నవీన్, పార్టీ సీనియర్ నాయకులు చెనగాని సాంబయ్య, ఐఎఫ్టియు జిల్లా నాయకులు కామల్ల శ్రీను, అరుణోదయ జిల్లా నాయకుడు గండు నగేష్, చింతమల్ల అంజయ్య, కారింగుల నరేష్, అలవాల శ్రీను, పర్వతాలు, గండు నగేష్, వీసాల బ్రహ్మయ్య, గండు మల్లయ్య, గండు రాంబాబు, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మేకల రాజేశ్వరి, పోటు మంగమ్మ, జిలకర ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు